

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
శుక్రవారం 12, జనవరి 2024
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం

# గోదావరి జలాలతో
## 10 లక్షల ఎకరాలకు సాగునీరు..

- సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో ఉభయ జిల్లాకు గోదావరి నీళ్లు.
- యుద్ధ ప్రాతిపదికన పనులు చేస్తాం..
- సీతారామ ప్రాజెక్టు పనులు పరిశీలించిన మంత్రి తుమ్మల..

2 లో..



**సత్తుపల్లి,సూర్య మేజర్ న్యూస్ :** ఉభయ జిల్లాలలోని 10 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో చేపట్టిన పథకం సీతారామ ప్రాజెక్ట్ అని,పనులు త్వరలోనే పూర్తి కానున్నాయని వ్యవశాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలిపారు. గురువారం సత్తుపల్లి, అశ్వారావుపేట శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాఘమయి, జారే ఆదినారాయణతో కలిసి సత్తుపల్లి నియోజకవర్గంలో జరుగుతున్న సీతారామ ప్రాజెక్టు పనులను పరిశీలించారు.అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వచ్చే జూన్ నాటికి పనులు పూర్తి చేసి సాగునీరు అందించాలని అధికారులను ఆదేశించారు.

## వైద్య సహాయంలో నిర్లక్ష్యాన్ని సహించేది లేదు

- ఎమ్మెల్యే రాగమయి



2 లో..

## ప్రభుత్వ స్థలాల రక్షణ దిశగా పటిష్ఠ చర్యలు చేపట్టాలి

-జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్.



2 లో..

## పలుచోట్ల ఎరువుల దుకాణాలు తనిఖీ

- రికార్డులు, ఎరువుల విత్తనాల ప్యాకెట్ల పరిశీలన
- వ్యాపారులకు అధికారుల హెచ్చరిక



2 లో..

## అక్రమ కలపను పట్టుకున్న ఎఫ్‌డిఓ వెంకన్న



5 లో..

## నా ప్రాణానికి రక్షణ కల్పించండి

- ధనలక్ష్మి గోల్డ్ షాప్ మహిళా గుమస్తా వినతి



5 లో..

# వైద్య సహాయంలో నిర్లక్ష్యాన్ని సహించేది లేదు - ఎమ్మెల్యే రాగమయి

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్... ఆరోగ్య సమస్యలపై ప్రభుత్వ ఆసుపత్రులను ఆశ్రయిస్తున్న పేద, మధ్య తరగతి ప్రజలకు మెరుగైన వైద్యం అందించి ప్రజల ఆరోగ్యం, ప్రాణాలను కాపాడడం వైద్యులుగా మన బాధ్యత అని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. సత్తుపల్లి శాసనసభ్యులుగా మొదటి మహిళా ఎమ్మెల్యేగా నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ ప్రజాసేవలో తన ప్రత్యేకముద్రతో తనదైన శైలిలో దూసుకుపోతున్నారు. గురువారం పెనుపల్లి ప్రభుత్వ వైద్యశాలను ఎమ్మెల్యే రాగమయి ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రభుత్వాసుపత్రిలోని ఔట్ పేషెంట్, ఇన్ పేషెంట్ రూములను, ఆసుపత్రి శుభ్రత ప్రమాణాలను, వైద్యులు, నర్సింగ్, సిబ్బంది రికార్డులను పరిశీలించి వైద్యులకు పలు సూచనలు, సలహాలు తెలియజేశారు. నూతన ఆసుపత్రి భవన నిర్మాణ పనుల నాణ్యత ప్రమాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందని వైద్య సహాయం కోసం వచ్చే రోగులకు వైద్యులు, సిబ్బంది అనుక్షణం అందుబాటులో ఉండాలని ఆదేశించారు. వైద్యులు భగవంతుడితో సమానమని రోగులపట్ల ఆసుపత్రి వర్గాలు నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని హితవు పలికారు. స్వతహాగా డాక్టర్ అయిన ఎమ్మెల్యే రాగమయి ఆసుపత్రులలో వైద్య వ్యవహార విధానాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉంటానని వైద్య సహాయంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందిని హెచ్చరించారు. ఇన్ పేషంట్ల వార్డులో కలియ తిరిగి స్వయంగా రోగుల ఆరోగ్య,సాధక, బాధలను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో ఆస్పత్రిలో వైద్యం తీసుకుంటున్న కల్లూరు మండలం ముగ్గు వెంకటాపురానికి చెందిన కోట లక్ష్మి అనే మహిళ తనకు అన్యాయం జరిగిందని రాజకీయ కక్షతో సర్పంచ్ అతని మనుషులు 17 మంది భౌతికంగా దాడి చేశారని తన గోడుని ఎమ్మెల్యే రాగమయికి వినిపించడంతో తక్షణమే విచారించాలని ఏసీపీని ఆదేశించారు. వైద్యాధికారి డాక్టర్ రమేష్ ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న వైద్య సహాయ విధి విధానాలను ఆసుపత్రి వ్యవహారాలను వైద్యాధికారి డాక్టర్ రమేష్ ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ గంటా ప్రతాప్, ఏసీపీ రామానుజం, సీఐ హనూక్, ఎస్సై జి. సూరజ్, ఆసుపత్రి సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలాల రక్షణ దిశగా పటిష్ట చర్యలు చేపట్టాలి

ఖమ్మం, సూర్య బ్యూరో జనవరి 11:

ప్రభుత్వ స్థలాల రక్షణ దిశగా పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. ఖమ్మం నగర పరిధిలో విలువైన ప్రభుత్వ స్థలాల రక్షణకు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ఆదేశాల మేరకు పకడ్బందీ చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ అన్నారు. గురువారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ, పోలీసు, మున్సిపల్, నీటిపారుదల, రిజిస్ట్రేషన్ శాఖల అధికారులతో ప్రభుత్వ స్థలాల రక్షణా చర్యలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సంక్షేమ, అభివృద్ధి పనులకు ప్రభుత్వ స్థలాల ఆవశ్యకత ఎంతో వుందన్నారు. ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వ యంత్రాంగంపై వుందన్నారు. ఖమ్మం నగర పరిధిలో ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు ఖమ్మం మున్సిపల్ కమీషనర్ ఛైర్మన్‌గా, ఖమ్మం ఆర్డీఓ మెంబర్ కన్వీనర్‌గా, నగర ఏసిపి, ఖమ్మం అర్బన్ తహాశీల్దార్, నగరపాలక సంస్థ ఉప నగర ప్రణాళిక అధికారి, సహాయ సంచాలకులు సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, నీటిపారుదల శాఖ కార్యనిర్వాహక ఇంజనీర్, జిల్లా రిజిస్ట్రార్ సభ్యులుగా టాస్క్‌ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా నగరంలో క్షేత్ర పరిధిలో క్రీయాశీలకంగా ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు 4 భూ రక్షణా బృందాలను రెవెన్యూ, పోలీస్, నీటిపారుదల, మున్సిపల్ శాఖల అధికారులతో ఏర్పాటు చేశామన్నారు. భూరక్షణ బృందాలు ప్రభుత్వ విలువైన భూములను గుర్తించి రెగ్యులర్‌గా ఆయా భూములను తణిఖీ చేస్తూ, వాటి రక్షణ, ఆక్రమణలు కాకుండా చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ స్థలాలకు ఫెన్సింగ్, సిసిటివి కెమెరాలు, ప్రభుత్వ స్థలాలు సూచిస్తూ బోర్డులు ఏర్పాటు చేయాలని, ప్రజావసరాలకు ప్లాంటేషన్, పార్కులు, ఆట మైదానాలు, పార్కింగ్ తదితరాలు ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రభుత్వ స్థలాలపై అనుమతి లేని కట్టడాలను గుర్తించి తొలగింపు చర్యలు వెంటనే చేపట్టాలన్నారు. ఆక్రమ ఇంటి నెంబర్ల కేటాయింపు రద్దుకు చర్యలు తీసుకోవాలన్నారు. నిషేధిత స్థలాలు, మోసపూరిత రిజిస్ట్రేషన్‌లు రద్దు చేయాలన్నారు. ఆక్రమణదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు చేపట్టాలన్నారు. నగర పరిధి సుమారు 95 చదరపు కిలోమీటర్లు వున్నట్లు, ఏర్పాటు చేసిన 4 బృందాలకు ప్రదేశాల కేటాయింపు చేసి వారికి రక్షణ బాధ్యతలు అప్పగించాలన్నారు. ప్రభుత్వం అభ్యంతరం లేని ప్రభుత్వ స్థలాలు 2, జూన్ 2020 కు పూర్వం నుండి నివాసమున్న పేదలకు 125 గజాల లోపు ఉచితంగా రిజిస్ట్రేషన్‌కు జివో 58 ద్వారా, 125 గజాలకు పైగా వున్న వాటికి కనీస మార్కెట్ రేటుకు హక్కుదార్లుగా జీవో 59 ద్వారా అవకాశం కల్పించిందన్నారు. ఇందులో భాగంగా జివో 58 క్రింద నగర పరిధిలో 6288 దరఖాస్తులు రాగా, 1056 దరఖాస్తులు ఆమోదించినట్లు, జివో 59 క్రింద 367 దరఖాస్తులు రాగా, 67 దరఖాస్తులు ఆమోదించినట్లు ఆయన తెలిపారు. ఎలాంటి కట్టడాలు లేకున్నా ఖాళీ ప్రభుత్వ స్థలాలను జివో 58, 59ల క్రింద క్రమబద్ధీకరణకు వచ్చిన దరఖాస్తులన్నింటిని అధికారులు క్షేత్ర పరిశీలన అనంతరం తిరస్కరించడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఆక్రమణలో వున్న ప్రభుత్వ స్థలాలను అర్హులకు అందజేసి, ఇకముందు ప్రభుత్వ స్థలాల ఆక్రమణ జరగకుండా ఉండాలనే సదుద్దేశంతో జివో 58, 59 లను అమలు చేసిందన్నారు. ఇట్టి జివోల ద్వారా సమర్పించిన దరఖాస్తుల్లో తిరస్కరణకు గురయిన దరఖాస్తులకు సంబంధించిన ఖాళీ స్థలాలను ఇక ముందు ఆక్రమణలు కాకుండా స్వాధీనం చేసుకొని ఫెన్సింగ్, సిసి కెమోరాల ఏర్పాటు చేసి రెగ్యులర్‌గా అధికారులు తణిఖీలు చేయాలన్నారు. నీటిపారుదల శాఖ అధికారులు వారి ఆధీనంలోని భూముల డాటాబేస్‌ను అందించాలని, ఎక్కడ్కైనా అన్యాక్రాంతం అయితే వెంటనే పోలీసు వారితో పాటు రెవెన్యూ, మున్సిపల్ అధికారులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వ స్థలాల్లో ఆక్రమణలు చేస్తే భవిష్యత్తులో క్రమబద్ధీకరణ చేస్తారనే భావనతో కొందరు అమాయకులను ఉసిగొల్పి ఆక్రమణలు చేయిస్తారని, ఇట్టి వారిని గుర్తించి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, బ్కెండోవర్ చేయాలని, ఒకటికి పలు మార్లు చేసిన వారిపై షీట్ ఓపెన్ చేసి కఠిన చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ఆక్రమణలపై ఫిర్యాదుకు జిల్లా కంట్రోల్ రూమ్ నెం. 1077, 9063211298 కు సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు. సంబంధిత శాఖలన్నీ టీమ్ స్పిరిట్‌తో కలిసికట్టుగా పనిచేయాలని, సమన్వయంతో ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. రెవెన్యూ శాఖ మంత్రి జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తున్నందున ప్రభుత్వం, ప్రభుత్వ స్థలాల రక్షణ దిశగా చర్యలకు ఆదేశించినందున, జిల్లాలో సమిష్టిగా పనిచేసి, ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు ఆదర్శంగా నిలవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం ఆర్డీఓ జి.గణేష్, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ మదన్ గోపాల్, రెవెన్యూ, పోలీసు, నగరపాలక, ఇరిగేషన్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దంపతులకు దత్తత ప్రక్రియ ద్వారా శిశువును అప్పగించిన జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్



ఖమ్మం, (సూర్య బ్యూరో)నూతన కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో గురువారం జిల్లా సంక్షేమ అధికారిణి టి. సుమ తన సంరక్షణలో శిశు గృహాలో గల 6 నెలల పాప ను సెంట్రల్ అడప్షన్ రెగుల్షన్ అథారిటీ ద్వారా దత్తత ప్రక్రియకు దరఖాస్తు చేసుకున్న బెంగుళూరు దంపతులకు జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ సమక్షంలో ప్రి అడప్షన్ ఫాస్టర్ కేర్ ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర పాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. బి. మాలతి, జిల్లా సంక్షేమ అధికారిణి సుమ, ఉప జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. సైదులు, జిల్లా బాలల సంరక్షణ అధికారిణి విష్ణు వందన, డిసిపివో చైల్డ్ కేర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పలుచోట్ల ఎరువుల దుకాణాలు తనిఖీ

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్**

ఖమ్మం రూరల్ మండలలో పల్లెగూడెం ఎదలాపురం గ్రామాలలో ఎరువులు దుకాణాలను వ్యవసాయ అధికారి జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల తోపాటు సిబ్బంది విస్తృతంగా తనిఖీ చేశారు. ఎరువుల విత్తన దుకాణాలలోని నిల్వ ఉన్న విత్తనాలను పరిశీలించడంతోపాటు, స్టాక్ రిజిష్టర్‌లను పరిశీలించారు.రైతులు విత్తనాలు కొన్న వెంటనే బిల్లులు తీసుకోవాలని, ఏలాంటి రకమైన నకిలీ ఎరువులు విత్తనాలు అమ్మితే చట్టపరమైన చర్యలు తప్పవని మండల వ్యవసాయ అధికారి విజయనిర్మల తెలిపారు. ఇప్పటికే మందులు, విత్తనాల దుకాణాలను క్షుణ్ణంగా తనిఖీలు చేశామని రైతులకు ఏమైనా ఇబ్బందులు ఉంటే నేరుగా సంప్రదించాలని విజయనిర్మల కోరారు.. ఎరువుల దుకాణదారులు రైతులకు డీలర్లు ఎవరైనా అన్ని రకాల ఎరువులు విత్తనాలు ఎం ఆర్ పీ కంటే ఎక్కువ రేటుకు అమ్మినా లేదా ప్రామాణికత లేని విత్తన ఎరువు, పురుగులమందులు అమ్మిన రైతుల నుండి మండల వ్యవసాయ అధికారి కి కంప్లైంటు ఇచ్చినచో వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హామీ అన్నారు. రైతులకు విత్తనాలు ఎరువులు అమ్మినట్లయితే ఒరిజినల్ రసీదులు ఇవ్వాలని షాపులను సక్రమంగా నిర్వహించాలని నిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ శాఖ సంచాలకులు శ్రీనివాస్ రెడ్డి మండల వ్యవసాయ శాఖ అధికారి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు...

# గోదావరి జలాలతో 10 లక్షల ఎకరాలకు సాగునీరు..



ఇప్పటికే మూడు పంప్ హౌస్ లు పూర్తి చేసుకోగలిగామని, రెండు వైపులా పనులు వేగవంతంగా సాగుతున్నాయని తెలిపారు. సత్తుపల్లి సమీపంలోని యాతాల కుంట వద్ద సాగే టన్నెల్ పూర్తికాగానే బేతుపల్లి కెనాల్ కు నీళ్లు చేరతాయని, తద్వారా వేంసూరు,పెనుబల్లి మండలాలకూ నీళ్లు అందుతాయని పేర్కొన్నారు. దమ్మపేట మండలం, గండుగులపల్లిలో నిర్మించే నాల్గవ పంప్ హౌస్ పూర్తికాగానే దమ్మపేట, అశ్వరావుపేట మండలాలకు నీళు అందించగలుగుతామన్నారు. ఆ పనులు కూడా శరవేగంగా సాగుతున్నాయన్నారు. ఇప్పటికే రూ.7,500 కోట్లు ఖర్చు జరిగిందన్నారు. ఖర్చుకు వెనకాడేది లేదన్నారు. ప్రస్తుతం మరో రూ.70 కోట్లు ప్రభుత్వం విడుదల చేస్తే మధిర నియోజవర్గానికి కూడా నీళ్లు చేరతాయన్నారు. ఈ సందర్భంగా. రూ.70 కోట్ల నిధులు విడుదల చేయించమని ఢిల్లీలో ఉన్న డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కను ఫోన్ సహకారంతో కోరారు. ఈ ఏడాది మెయిన్ కెనాల్ ద్వారా వైరా మండలంతో సహా , ఎన్ఎస్పీకి కూడా నీళ్లు అందిస్తామన్నారు. తద్వారా లంకా సాగర్ ప్రాజెక్టు కూడా గోదారి జలాలు చేరతాయన్నారు. అందుకు ఏడు కిలోమీటర్ల పొడవున కెనాల్ తీయాల్సిన అవసరం ఉందన్నారు. దాన్ని కూడా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామన్నారు. తన చిరకాల కోరిక అయిన సీతారామ ప్రాజెక్టు పూర్తి చేసేందుకే తిరిగి రాజకీయాల్లోకి చురుగ్గా వచ్చానన్నారు. అధికారులు, ఏజెన్సీలు శ్రద్ధతో పనిచేసి సకాలంలో ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలని



కోరారు. కార్యక్రమంలో సీతారామ ప్రాజెక్టు అధికారులు,కాంగ్రెస్ నాయకులు డా.మట్టా దయానంద్ విజయ్ కుమార్, చల్లగుళ్ళ నర్సింహారావు,తమ్మిన రవి,వెచ్చా రాంప్రసాద్,కమల్ పాషా, నారాయణవరపు శ్రీనివాసరావు,నరుకుళ్ళ అప్పారావు,ధనుంజయ్,ఇరపా కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్య టాలెంట్ స్కూల్లో సంక్రాంతి శోభ

### –అలరించిన చిన్నారులు

### – ఉట్టిపడిన గ్రామీణ జీవన విధానం

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**



లక్ష్యా టాలెంట్ స్కూల్లో సంక్రాంతి సంబరాలను రంగ రంగ వైభోగంగా నిర్వహించారు. లక్ష్య టాలెంట్ స్కూల్ యాజమాన్యం పాఠశాల ఆవరణంలో సంక్రాంతి సంబరాలలో గ్రామీణ వాతావరణం ఉట్టి పడే విధంగా గ్రామాల్లో రైతులు, శ్రామికుల జీవన విధానం ప్రతిభంభించే విధంగా గ్రామీణ సహజ సిద్ధంగా గుడిసెలు, ఎడ్ల బండ్లు, వ్యవసాయ పనిముట్లు, రోళ్ళు రోకళ్ళు వంటి గ్రామీణ పనిముట్లను ఏర్పాటుచేసి అందమైన రంగు రంగుల ముగ్గులు గొబ్బెమ్మలతో సుందరంగా తీర్చిదిద్దారు. పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, చిన్నారులు సాంప్రదాయ దుస్తులు ధరించి, ఆటపాటలతో అలరించారు. హరిదాసులు వేషధారణతో, గంగిరెద్దుల ఆటపాటలతో, భోగి మంటలు, పిండి వంటకాలు ప్రక్రియలో చిన్నారులు పలు వేషధారణతో అలరించి సంక్రాంతి సంబరాలల్లో ఉల్లాసంగా జరిపారు. చిన్నా రులు గాలిపటాలని ఎగరవేస్తూ సంక్రాంతి పండుగ ఆనందాన్ని సవిచూ శారు.

సంక్రాంతి సంబరాలు లక్ష్య టాలెంట్ స్కూల్లో అంబరాన్ని అంటేలా జరిపారు. స్కూల్ ప్రిన్సిపల్ పాలగాని ఈశ్వర్ దంపతులు సంక్రాంతి సంబరాల ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ చిన్నారులతో కలిసి సంబరాల్లో పాల్గొని విద్యార్థిని విద్యార్థుల్లో సంక్రాంతి పండుగ ఉత్సాహాన్ని, ఉత్తేజాన్ని నింపి పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు, అద్యా పకులకు, సిబ్బందికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ సంక్రాంతి సంబరాల్లో పాలుపంచుకున్నారు.

## ఫారం18తో ఎమ్మెల్సీ ఓటు నమోదు

### –నమోదుకు ఆఖరు తేదీ ఫిబ్రవరి 6



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

ఎమ్మెల్సీ ఉప ఎన్నికలకు పెనుబల్లి మండలలో పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలని పెనుబల్లి మండల తహసిల్దార్ గంటా ప్రతాప్ ప్రకటన విడుదల చేశారు. వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల శాసనమండలి స్థానానికి జరగబోయే ఉప ఎన్నికల నిమిత్తం మండలంలోని 01-11-2020 నాటికి డిగ్రీ పూర్తిచేసిన వారు గెజిటెడ్ అధికారి అటేస్టేట్ చేసిన గ్రాడ్యుయేట్ ఉత్తీర్ణత ధ్రువీకరణ పత్రం, ఓటు గుర్తింపు కార్డు, ఆధార్ కార్డు, పాస్పోర్ట్ సైజ్ ఫోటో తొ జత చేసి ఫారం 18 మాన్యువల్ గా కాని ఆన్లైన్ వెబ్సైట్ ద్వారా 06-02-2024 తేదీలోగా దరఖాస్తు ద్వారా ఎమ్మెల్సీ ఓటు నమోదు ప్రక్రియ పూర్తి చేసుకుని ఓటు హక్కుని పొందాలని మండలంలోని పట్టబద్రులకు తహసిల్దార్ గంట ప్రతాప్ తెలియజేశారు.

## నగరంలో విస్తృతంగా ప్రకటించిన మంత్రి తుమ్మల









**ఖమ్మం (సూర్య బ్యూరో)**

రాష్ట్ర వ్యవసాయ, చేనేత, మార్కెటింగ్ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం ఖమ్మం నగరంలో విస్తృతంగా పర్యటించారు.తొలుత స్థానిక త్రీ టౌన్ 32 వ డివిజన్లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుగ్గళ ఈశ్వర లింగం ఇంట్లో ఏర్పాటు చేసిన తేనీటి విందులో పాల్గొన్నారు...ఆ తరువాత మరో సీనియర్ కాంగ్రెస్ నాయకులు వి.వి.అప్పారావు,35వ దివజన్లో మహేశ్వరి జ్యూయలరీస్ అధినేత అర్వపల్లి అశోక్, 36 వ డివిజన్లో మాడిశేట్టి హనుమంతురావు,32 వ డివిజన్లో పాయల నాగేశ్వరరావు,33 డివిజన్లో యస్. కే యాకూబ్,లతీఫ్,31 వ డివిజన్లో వల్లెపు ఉపేందర్ (లక్కీ) గృహాల్లో జరిగిన తేనీటి విందులో పాల్గొన్నారు.స్థానిక మూడు బొమ్మల సెంటర్లో ప్రముఖ స్వాతంత్ర సమర యోధుడు ఒడ్డెర ఓబన్న జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి కాసేపు డివిజన్ ప్రజలతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు,త్వరలోనే సమస్యలన్నీటినీ పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ,సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ జావేద్,జిల్లా కాంగ్రెస్ నాయకులు సాధు రమేష్ రెడ్డి,కార్పొరేటర్లు కమర్తపు మురళి,మలీదు జగన్,కొప్పెర ఉపేందర్, మిక్కిలి నేని నరేందర్,నాగండ్ల దీపక్ చౌదరి,త్రీ టౌన్ నాయకులు తల్లాడ రమేష్, కల్వకుంట్ల గోపాల్, కొదుమూరి మధు,బాణాల లక్ష్మణ్,బొమ్మ ఉదయ్,గజ్జల వెంకన్న,వెన్న పండు,నల్లమల ఆనంద్,తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టాలెంట్ స్కూల్లో సంక్రాంతి సంబురాలు

**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**



యాంత్రిక జీవితంలో కనుమరుగవుతున్న సంస్కృతి సంప్రదాయాలను నేటి తరానికి వివరిస్తూ వారికి గుర్తుండేలా స్థానిక టాలెంట్ స్కూల్ యాజమాన్యం సంక్రాంతి సంబరాలను గురువారం ఘనంగా నిర్వహించింది.భోగి పళ్ళతో విద్యార్థిని, విద్యార్థులకు ఉపాధ్యాయ బృందం ఆశీస్సులు అందజేశారు.ఈ సందర్భంగా బాలికలకు ముగ్గుల పోటీలు నిర్వహించగా పాఠశాల ఆవరణంతా మామిడి తోరణాలు, రంగవల్లులతో నిండిపోయింది.గొబ్బెమ్మలు,పూలు, రేగుపళ్లతో ముగ్గులను చిన్నారులు అందంగా అలంకరించారు.అదేవిధంగా భోగి మంటల ప్రాముఖ్యత ,గంగిరెద్దులు, హరిదాసులు వేషధారణతో పలువురు విద్యార్థులు అలరించారు.సంక్రాంతి పండుగ తెలిపే చిత్రలేఖనాలను విద్యార్థులు పాఠశాల ఆవరణలో అలంకరించారు.అనంతరం విజ్ఞేతలకు బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ పులి శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ పులి అరుణలు మాట్లాడుతూ తెలుగు ప్రజలు మూడు రోజులు ఎంతో ఇష్టంగా జరుపుకునే పండుగ సంక్రాంతన్నారు.ఈ కార్యక్రమంలో టాలెంట్ స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## దరఖాస్తుల నమోదు ప్రక్రియ పరిశీలించిన అదనపు కలెక్టర్:



**ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్:**

ఏనుకూరులోని తహసిల్దార్ కార్యాలయంలో జరుగుతున్న ప్రజాపాలన అభయహస్తం గ్యారంటీల దరఖాస్తుల నమోదు ప్రక్రియను గురువారం అదనపు కలెక్టర్ సత్యప్రసాద్ పరిశీలించారు. డేటా ఎంట్రీ తప్పులు లేకుండా నిర్దేశించిన తేదీలోగా పూర్తి చేయాలని అన్నారు. ఎం ఎల్ సి ఎన్నికల ప్రక్రియ ఓటు నమోదు తదితర వాటి గురించి సమీక్షించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ సంజయ్ కుమార్, తహసిల్దార్ సిహెచ్ శేషగిరిరావు, ఎంపీడీవో తుమ్మలపల్లి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో వ్యాపారుల తీరు మారలే....!

### –ఇరువురు దుకాణాల పై కేసు నమోదు

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



నిబంధనలకు విరుద్ధంగా వ్యాపారులు రోడ్ల పైన దుకాణాలు నిర్వహిస్తున్నారు.. పోలీసులు పలుమార్లు హెచ్చరించినా పట్టించుకోవటం లేదు... మేమింతే అంటూ రోడ్డు పైనే దుకాణాలు నిర్వహించటం వలన ప్రమాదాలు జరుగుతున్నాయి.దీనికి తోడు వ్యాపారస్తులు పోటీలు పడి రోడ్డు ను అక్రమిస్తున్నారు. గురువారం మండల కేంద్రంలో ఖమ్మం–కోదాడ ప్రధాన రహదారి పై పలువురు వ్యాపారస్తులు సామాన్లు పెడుతున్నారు. అంతే కాకండా ఒకరిని చూసి ఒకరు పోటీలు పడీ దుకాణాలను రోడ్డు పైకి తీసుకొస్తున్నారు.ఈ నేపథ్యంలో గురువారం ఇరువురు వ్యాపారస్తులు ఘర్షణ కు పాల్పడ్డారు. దీంతో ప్రయాణికులకు ఇబ్బందిగా మారింది. విషయం ను తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలం కు చేరుకుని వ్యాపారులను హెచ్చరిస్తున్నా ఖాతర్ చేయటం లేదు.పోలీసుల సమక్షంలోని వాదనకు దిగారు.ప్రజలకు ఇబ్బంది లేకుండా సామాన్లను వెంటనే తీసివేయాలని పోలీసులు ఆదేశించారు. ఆక్రమించి ప్రయాణికులకు ఇబ్బంది కలిగించినందుకు ఇరువురు వ్యాపారస్తుల పై స్థానిక పోలీసులు కేసు నమోదు చేశారు.కాగా ప్రజలు సంతోషమును వ్యక్తం చేశారు.మండల కేంద్రంలో రోడ్డును ఆక్రమించి వ్యాపారం చేస్తున్న వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని పలువురు కోరారు.

## బేబీమూన్లో సంక్రాంతి సంబరాలు

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్)**



స్థానిక బోనకల్ రోడ్ లోని బేబీమూన్ పాఠశాలలో జరిగిన సంక్రాంతి సంబరాలు అంబరాన్నాంటాయి. కార్యక్రమంలో ముఖ్య అతిధిగా షీ–టీం డిస్ట్రిక్ట్ హెడ్ సి.ఐ అంజలి ,ఐటిడిఏ ఏ.ఓ హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల కరస్పాండెంట్ కేసా వీరన్న అతిథులు జ్యోతిని వెలిగించి ప్రారంబించారు. విద్యార్థులు రంగవళ్ళులతో ప్రాంతాన్ని అలంకరిస్తూ సంక్రాంతి పండుగ ఈరోజే అన్నట్లుగా ఘనంగా జరుపుకున్నారు. భోగి మంటలతో ఈ కార్యక్రమాన్ని ప్రారంబించారు.ఈ సందర్భంగా సి. ఐ అంజలి మాట్లాడుతూ, పిల్లలో చదువే కాకుండా ఇలాంటి కార్యక్ర మాలు నిర్వహించటం వల్ల పిల్లలో పోటీ ప్రభావం,అంతర్లిన నైపుణ్యాలు పెంపొందించవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ కేసా వీరన్న మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆనవాయితీగా జరుపుకుంటూ వస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కేసా భాస్కర్ పాల్గొని ముగ్గులపోటీల్లో ప్రతిభకనపరచినవారికి బహుమతులు అందజేసారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాద్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.

# స్మార్ట్ కిడ్జ్‌లో ఘనంగా సంక్రాంతి సంబురాలు


















**ఖమ్మం, జనవరి 11,సూర్య మేజర్ న్యూస్...**

స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో గురువారం సంక్రాంతి సంబురాలు ఆనందోత్సవాలతో నిర్వహించారు. పంచె కట్టు, సాంప్రదాయ చీరకట్టులో పాఠశాల చిన్నారులు ఈ వేడుకల్లో నూతన శోభను సంతరించుకున్నారు. విద్యార్థులంతా భోగిమంటలు వేసి ఉత్సాహంగా గడిపారు. చిన్నారులకు భోగి పండ్లు పోసి, బొమ్మల కొలువు పెట్టారు. పాఠశాల ప్రాంగణమంతా అందమైన రంగవల్లులతో ముస్తాబు చేసి డు... డు.. బసవన్నలా ఆటా పాటా, హరిదాసుల కీర్తనలు, కోడిపందాల జోరు, గాలిపటాల సందడి , గొబ్బెమ్మ పాటలతో వేడుకలు హోరెత్తాయి.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ తెలుగువారి పెద్ద పండుగ సంక్రాంతిని మూడు రోజులపాటు భోగి, సంక్రాంతి, కనుమ పర్వదినాలుగా జరుపుకుంటున్నామన్నారు. మన తెలుగు సాంప్రదాయాలను ముందు తరాలకు అందించడానికి ఈ సంక్రాంతి పర్వదిన వేడుకలు ఉత్సాహంగా ఊరూరా జరుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య , పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**– ఆకట్టుకున్న బొమ్మల కొలువు.**




సంక్రాంతి సంబరాల్లో పాఠశాల చిన్నారులు ఏర్పాటు చేసిన బొమ్మల కొలువు అందరినీ ఆకట్టుకుంది. వివిధ రకాల బొమ్మలను చిన్నారులు ఈ వేడుకల్లో పెట్టి సరదాగా గడిపారు. రంగురంగుల వివిధ వెరైటీ బొమ్మలు, ఎలక్ట్రానిక్, ఎలక్ట్రికల్ బొమ్మలు, చెక్క బొమ్మలు, మట్టితో తయారుచేసిన బొమ్మలు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ బొమ్మలకొలువు పాఠశాల చిన్నారుల సృజనాత్మకతకు అద్దం పట్టింది. బొమ్మల కొలువులో పాల్గొన్న విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య , పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు.

## మామిళ్ల గూడెం శ్రీ చైతన్య టెక్నో స్కూల్ లో సంక్రాంతి సంబరాలు..

**ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్..**

ఖమ్మం జిల్లా స్థానిక మామిళ్లగూడెం శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి పిల్లలందరూ సాంప్రదాయ దుస్తులు ధరించి అందర్నీ ఆకర్షించారు పిల్లలకు భోగి పళ్ళు పోసి ఉపాధ్యాయులు దీవించారు. అనంతరం వారికి ముగ్గుల పోటీలు నిర్వహించి భోగిమంట వేసి కోలాటాలు ఆడారు ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ శ్రీ మల్లెంపాటి శ్రీధర్ , డైరెక్టర్ శ్రీవిద్య , డిజిఎం చేతన్ , ప్రిన్సిపల్ నీరజ అకాడమిక్ కోఆర్డినేటర్ కృష్ణారావు, డీన్ రామ్, ప్రైమరీ కోఆర్డినేటర్ పార్వతి , పి పి టి కోఆర్డినేటర్ గౌతమి ,ప్రైమరీ ఇంచార్జ్ సుకన్య, పి పి టి ఇంచార్జ్ గీత ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



## సంక్రాంతి సంబరాల త్రివేణి








**ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్..**

ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రీ ప్రైమరీ విద్యార్థినీ విద్యార్థులకు పాఠశాల అధ్యాపకులు భోగి పళ్ళను పోసి ఆశీర్వదించారు.విద్యార్థినులు చక్కని రంగురంగుల ముగ్గులు వేసి గొబ్బిళ్ళను పెట్టి గొబ్బి పాటలు పాడారు విద్యార్థులు రకరకాల వేషధారణలను ధరించి పండగ సంబరాల్లో పాల్గొన్నారు పాఠశాల ఆవరణలో భోగి మంటలు వేశారు పాలు పొంగిచ్చి పొంగళ్లను చేశారు హరిదాసులు కోడి పందాలు మొదలైన అంశాలను ప్రదర్శించారు. పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ రైతులకు పంటలన్నీ చేతికొచ్చి చక్కని ఆనందంగా వేడుకలు చేసుకోవడమే సంక్రాంతి అని సూర్యుడు మకర రాశిలో ప్రవేశించడం ఉత్తరాయణంలోనే జరుగుతుందని ఇది ఎంతో పవిత్రమైన కాలమని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళి కృష్ణ పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ వైస్ ప్రిన్సిపాల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా రేనాటి వీరుడు వడ్డే ఓబన్న జయంతి వేడుకలు

**ఖమ్మం (సూర్య బ్యూరో)ఖమ్మం**



రేనాటి వీరుడు స్వాతంత్ర్య సమర యోధుడు వడ్డె ఓబన్న 217వ జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించాలనే ప్రభుత్వ ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా, నూతన కలెక్టరేటు, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధ్వర్యంలో గురువారం వడ్డె ఓబన్న జయంత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగినదని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి బి.జ్యోతి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బత్తుల వీరబాబు, కార్యదర్శి కుంచపు వెంకటేశ్వర్లు, రాష్ట్ర న్యాయకులు దేరంగుల బ్రహ్మం, పల్లెపు సోమరాజు మాట్లాడుతూ వడ్డెరలకి చరిత్రలో చముచిత స్థానం కల్పించిన గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి కి పత్యేకంగా దన్యవాధములు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు వారి సమస్యలను వడ్డెర కులాన్ని యస్.టి. జాబితాలో చేర్చాల్సిందిగా, ఖమ్మం లకారంట్యాంక్ బండ్ పై వడ్డే ఓబన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని. వడ్డెరలకు ఖమ్మం జిల్లా కమ్యూనిటీ హాలు ఏర్పాటుకు కావలసిన స్థలము భవన నిర్మాణమును ప్రభుత్వం సమకూర్చాలని.. వడ్డెర స్టేట్ ఫెడరేషన్ ఏర్పాటు చేసి చైర్మన్ను నిర్మించాల్సిందిగా వీటితోపాటు వడ్డెరలకు కావలసిన సామాగ్రిని సహకార సంఘాల ద్వారా జె.సి.బిలు, ప్రోక్లెన్లు, డోజర్లు, టిప్పర్లు, అందించాలని ఆర్థికాభివృద్ధికి తోడ్పాటునందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నీ కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బత్తుల వీరబాబు, జిల్లా కార్యదర్శి కుంచపు వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు దేరంగుల బ్రహ్మం, వల్లెపు సోమరాజు, బత్తుల నాగేశ్వరరావు, పిట్ల కృష్ణమూర్తి, ఉద్యోగస్తుల సంఘం అధ్యక్షులు చింతల జ్యోతిబసుగారు, చల్లా నాగులు , తమ్మిశెట్టి వెంకటనారాయణ, బత్తుల తిరుమల రావు, పల్లపు పు వెంకన్న, పల్లపు రాము, దేరంగుల రామారావు, బండారి సురేష్, కుంచపు వెంకటేశ్వర్లు, వేముల వెంకటనారాయణ, వేముల వెంకటేష్, సంపంగి లక్ష్మణ్, వేముల వెంకన్న, ఆలకుంట కొండలు, కుంచపు లింగయ్య, బొంత నాగరాజు, వేముల పిచ్చయ్య, కుంచపు కుమార్, పల్లపు గోవిందు, ఇరగదిండ్ల ఆశయ్య, విడగొట్టి రెడ్డి, పల్లపు యాదయ్య, విడగొట్టి రమేష్, సంపంగి మల్లయ్య, బత్తుల శ్రీను, రాయల వెంకటేశ్వర్లు, గుంజ వీరబాబు, వేముల దుర్గారావు, దండుగుల గణేష్, వేముల వెంకట ప్రసాద్, యస్. వెంకటాచలం, సిహెచ్. వెంకన్న, సిహెచ్. రామారావు, మక్కల నారాయణ, బత్తుల వెంకన్న, నర్రా సీతారాములు, రాయల వంశీకృష్ణ, ఓర్సు నాగేశ్వరరావు, ఓర్సు శ్రీను, సంపత్కుమార్, చల్లా సతీష్, వేముల కోటేశ్వరరావు, సంపంగి వెంకటాచలం, బత్తుల కృష్ణ, ఆలకుంట రంగయ్య, గోగుల జమలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆటో కార్మికులకు ప్రత్యేక పథకం రూపొందించాలి






**–ఏఐటియూసి జిల్లా కార్యదర్శి వెర్పూల మల్లికార్జున్**
**– భారీ ప్రదర్శన తహశీల్దార్‌కి వినతిపత్రం అందజేత**

అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)– డిగ్రీ లు, పిజి లు చేసి నిరుద్యోగం తో కుటుంబ పోషణకు రవాణా రంగంలో ఫైనాన్స్ కంపెనీల ఆర్థిక సహాయం తో ఆటో కొనుక్కొని రోడ్డు మీద బతుకుతున్న డ్రైవర్ ల పరిస్థితి అగమ్యగచరంగా తయారైందని, వారికీ ప్రభుత్వం ప్రత్యేక పథకం రూపొందించి వారిని ఆదుకోవాలని ఏఐటియూసి జిల్లా కార్యదర్శి వెర్పూల మల్లికార్జున్ ప్రభుత్వానికి కోరారు. గురువారం అశ్వాపురం మండల అటో ఒనర్స్ , డ్రైవర్స్ యూనియన్ ఏఐటియూసి ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన నిర్వహించి తహశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటియూసి జిల్లా కార్యదర్శి వేర్పులా మల్లికార్జున్ మాట్లాడుతూ అటో కార్మికులపై ఫ్రైవేట్ ఫైనాన్స్ సంస్థల వేదింపులు ఆపాలని ఆటో కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి అనంతనేని సురేష్, అటో యూనియన్ నాయకులు బాగోతపు సతీశ్, సాదం యాదగిరి రెడ్డి, ఏళ్ళబోయిన కోటేశ్వరరావు, దేవునురి సీతయ్య, చెలికాని శ్రీను, చంద్రం, కోమ్ము రాంబాబు, రాజులు, మంద రాంబాబు, మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

## దీపాదాస్ మున్సి, మహేష్ కుమార్ గౌడ్ లను కలిసిన జిల్లా ఎస్టీ సెల్ చైర్మన్ డాక్టర్ రవి

**– సముచిత స్థానం కల్పిస్తామని వాగ్దానం**





ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–సి డబ్ల్యూ సి సభ్యులు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వ్యవహారాల ఇన్చార్జి దీపా దాస్ మున్సిని, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ చైర్మన్ డాక్టర్ రవి నాయక్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన వారికి పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం రవి మాట్లాడుతూ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల అభ్యర్థుల ఎంపికలో ఇల్లందు అసెంబ్లీ స్థానం నుంచి చివరిదాకా తన పేరు పరిశీలనలో ఉన్నదని, కొన్ని సమీకరణలో టికెట్ రాలేదని, తదుపరి పరిణామాలలో పిసిసి పక్షాన వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, ఏఐసిసి పక్షాన టిపిసిసి ఇన్చార్జ్ జనరల్ సెక్రెటరీ మాణిక్య ఠాగూర్, సిఎల్పీ పక్షాన భట్టి విక్రమార్కలు తనను పిలిచి టికెట్ త్యాగం చేసినందుకు ప్రభుత్వ ఏర్పడ్డాక సముచిత స్థానం కల్పిస్తామని ఇచ్చిన హామీని ఈ సందర్భంగా రవి వారికి గుర్తు చేశారు. అదేవిధంగా రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో తన పేరును మహబూబాబాద్ స్థానానికి పరిశీలించాలని కోరగా టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ఇల్లందు అసెంబ్లీ స్థానానికి జరిపిన సర్వేలో మీ పేరు బాగున్నదని, అసెంబ్లీ అభ్యర్థుల ప్రకటన చివరి వరకు మీ పేరే పరిశీలనలో ఉన్నదని, కొన్ని సమీకరణలలో అభ్యర్థి పేరు మార్పు జరిగిందని అన్నారు.కాబట్టి మీ అభ్యర్థులను అధిష్టాన వర్గానికి తెలియజేస్తామని, ఈ సందర్భంగా వారు చెప్పినట్లు రవి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## త్రివేణిలో ముందస్తుగా సంక్రాంతి వేడుకలు



లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్)– మండలకేంద్రంలో గల త్రివేణి పాఠశాలల ప్రాంగణంలో ముందస్తుగా సంక్రాంతి వేడుకలు నాంది పలికాయి. చిన్నారులలో దాగిఉన్న సృజనాత్మకత, ఔత్సుకత ప్రేరణగా ముగ్గులపోటీలు నిర్వహించారు. అంతే కాకుండా సంక్రాంతి విశిష్ఠత గోచరించే విధంగా హరిదాసుల,సాంప్రదాయ వేషాధారణలో ప్రాంగణమంతా చిన్నారుల సంతోషాల కేరింతలతో ముస్తాబైంది. త్రివేణి పాఠశాలల ఎ డైరెక్టర్స్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి సంక్రాంతి కాంతులు ప్రతి ఒక్కరి జీవితంలో వెల్లివిరియాలని ఆకాంక్షిస్తూ చిన్నారులకు శుభాషిస్సులు అందించారు.ఈ కార్యక్రమంలో గొల్లపూడి జగదీశ్, సి.ఆర్.ఓ. కాట్రగడ్డ మురళీ కృష్ణ, ప్రిన్సిపాల్స్ శ్రీనివాస్ సింగ్, వై.వి.సురేష్, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య, ఫాతిమా పాల్గోన్నారు.

### మార్గదర్శిని పాఠశాలలో ఘనంగా ముగ్గుల పోటీలు.

ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) – సంక్రాంతి పండగ సంబరాలను పురస్కరించుకొని స్థానిక మార్గదర్శిని విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం అత్యంత వైభవొపే తంగా ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలలో ఉల్లాసంగా ఉత్సాహంతో ఆడపిల్లలందరూ పాల్గొని ముగ్గులు వేశారు. రకరకాల రంగులతో రంగవల్లులను సుందరంగా తీర్చిదిద్ది తమలోని కలను ప్రదర్శించారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థినిలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ ప్రత్యేక బహుమతులే కాకుండా పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రోత్సాహ బహుమతులను ఇవ్వడం జరుగుతుందని ఆ పాఠశాల డైరెక్టర్ ప్రధానోపాధ్యాయులు యాదగిరి రాంబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, అర్వపల్లి రాధాకృష్ణ, ఉపాధ్యాయులు గోపి,ఓ.వెంకన్న, సతీష్,కోటేశ్వరరావు, సహెదా బేగం, లావణ్య, యాస్మిన్ తదితరులు పాల్గొని విద్యార్థినులను అభినందించారు.



## నా ప్రాణానికి రక్షణ కల్పించండి

**– ధనలక్ష్మి గోల్డ్ షాప్ మహిళా గుమస్తా వినతి**




పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) – పట్టణ పరిధిలోని శాస్త్రి రోడ్లో ఉన్న ధనలక్ష్మి జువెలరీ షాపులో మహిళా గుమస్తా గా పనిచేస్తున్న గుగులోత్ అనిత అనే కార్మికురాలిపై కొంతమంది వ్యక్తులు దాడి చేసి గాయపరచడంతో ఆమె తనకు రక్షణ కల్పించాలని పోలీసులను వేడుకుంటుంది. వివరాల్లోకి వెళితే గత కొన్ని సంవత్సరాలుగా ధనలక్ష్మి జ్యువెలరీ షాపులో అనిత పనిచేస్తుంది.అయితే షాపు యజమాని లంక రాముతో పట్టణ పరిధిలోని కొంచాడా కృష్ణ స్వాతి దంపతులకు గత కొంతకాలంగా వ్యాపార విషయాల్లో వివాదాలు చోటుచేసుకున్నాయి. ఈ నేపథ్యంలో ఈ నెల 6 తేదీ కొంచాడా కృష్ణ ,స్వాతి గంటాడి బోస్ బాబు ,గోర్ల నరేష్, చింత రాము, నారాయణరావు, కొంచాడా సంతోష్ బొంతల భాష అను వ్యక్తులు జువెలరీ షాపులోకి వచ్చి యజమాని లంకా రాము పై దాడి చేస్తున్న క్రమంలో అనిత తో పాటు మరో మహిళా కార్మికురాలు పార్వతీ కూడా అడ్డుకోబోయారు. దీంతో పార్వతి ,పై కూడా దాడి చేశారని అనిత తెలియజేశారు. తన ఒంటిపై ఉన్న డ్రెస్సును గుంజి , కొట్టుతూ తీవ్ర పదజాలంతో , బూతుల తో ,కులం పేరుతో తిట్టారని అనిత ఆరోపించింది . తన చేతిని లాగి మెలిపెట్టడంతో గట్టిగా అరిచానని వారు పిడికిలితో కడుపులో గుద్దారని ఈ దాడిలో తీవ్రంగా దెబ్బలు తగలడంతో పోలీస్ స్టేషన్లో ఆరోజు ఫిర్యాదు చేశానని అనిత తెలిపారు. అనంతరం ఆసుపత్రిలో వైద్యం చేయించుకోవడం జరిగిందని తనకు తీవ్రమైన అనారోగ్యం కలిగిందని తెలిపారు. తరువాత పోలీస్ స్టేషన్లో తమపై ఫిర్యాదు చేస్తే, సాక్ష్యం గానీ చెబితే మీ అంత చూస్తామని బెదిరిస్తున్నారని అనిత తెలిపింది. వీరి వలన తనకు ప్రాణి హాని ఉంది కావున అధికారులు స్పందించి తగిన విచారణ జరిపి తన పని తాను చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అనిత పోలీస్ అధికారులను కోరుకుంటున్నానని పత్రిక విలేకరులతో విజ్ఞప్తి చేశారు.

## అక్రమ కలపను పట్టుకున్న ఎఫ్‌డిఓ వెంకన్న





ఇల్లందు, సూర్య(మేజర్‌న్యూస్)–గుండాల ప్రాంత అడవులలో గుండా ఇల్లందు మీదుగా ఇతర ప్రాంతాలకు రవాణా అవుతున్న రెండు లక్షల రూపాయల విలువచేసే అక్రమ కలపను ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ కరణావత్ వెంకన్న బుధవారం రాత్రి వల పన్ని పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే కొమరారం రేంజి పరిధిలోని ఎల్లాపురం,ఆటవి ప్రాంతం నుండి బోడు, టేకులపల్లి మీదుగా కలప అక్రమ రవాణా అవుతుందన్న విషయాన్ని తెలుసుకున్న ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ వెంకన్న తన సిబ్బందితో కాపు కాచి సమీపంలోని సుదిమల్ల స్టేజి వద్ద పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఎఫ్డిఓ మాట్లాడుతూ బొలెరో వాహనంలో టేకు కలప రవాణా జరుగుతున్న సమాచారం అందడంతో అక్కడకు చేరుకొని వలపన్ని పట్టుకున్నట్లు తెలిపారు. పట్టుబడిన టేకు కలప విలువ సుమారు రెండు లక్షల రూపాయల వరకు ఉంటుందని ఆయన తెలిపారు. ఈ బులోరా వాహనం ఇల్లందు మండలం సత్యనారాయణపురం గ్రామానికి చెందిన రవి అనే వ్యక్తిదని, ఆయనతోపాటు మరికొందరిని అదుపులోకి తీసుకున్నట్లు ఆయన తెలిపారు. పట్టుకున్న కలపను స్వాధీనం చేసుకొని ఇల్లందు అటవీ శాఖ డిపోకు తరలించినట్లు ఆయన తెలిపారు.ఈ దాడిలో ఎఫ్ ఆర్ ఓ నాగేశ్వరరావు, డీ ఆర్వో సాల్మన్ రాజు,బీట్ ఆఫీసర్ లు కళ్యాణ్, నాగేష్ శ్రీను రాణి, పార్వతి, ఎఫ్ ఎస్ ఓ కారం వెంకటేశ్వరరావు లు పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.

# ఖమ్మం పార్లమెంట్ బిజెపి అభ్యర్థిగా రంగాకిరణ్ ...!?

కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – రాష్ట్రంలో సాధారణ ఎన్నికలు పూర్తి కాగానే ప్రధాన రాజకీయ పార్టీలు మరో మూడు నాలుగు నెలల్లో జరగనున్న పార్లమెంట్ ఎన్నికలపై దృష్టి సారించారు. ఈ మేరకు భారతీయ జనతా పార్టీతో పాటు ఇతర పార్టీల నాయకులు కూడా పార్లమెంట్ నియోజకవర్గాల్లో ఏ అభ్యర్థిని బరిలో దించాలో మల్లగుల్లాలు పడుతున్నారు. ఈ క్రమంలో భారతీయ జనతా పార్టీ కేంద్ర అధినాయకత్వం తెలంగాణ రాష్ట్రంలోని 17 పార్లమెంట్ నియోజకవర్గాల్లో అభ్యర్థులను ఎంపిక చేసే ప్రక్రియను ప్రారంభించింది. ఈ క్రమంలోనే ఆయా నియోజకవర్గాలకు ప్రత్యేకించి పరిశీలకులుగా నియామకం చేశారు. ఇందులో భాగంగానే ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గానికి మాజీ ఎమ్మెల్సీ బిజెపి కేంద్ర కమిటీ నాయకులు పొంగులేటి సుధాకర్‌రెడ్డిని నియమించడం జరిగింది. పార్లమెంట్ ఎన్నికల గడువు తరుముకొస్తున్న నేపథ్యంలో ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గం నుండి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పార్టీ అధ్యక్షులుగా కొనసాగుతున్న కె.వి.రంగాకిరణ్‌ను ఎంపిక చేసేందుకు ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయకుల మధ్య పూర్తిస్థాయిలో చర్చలు జరుగుతున్నాయి. ఈ చర్చల సారాంశంలో నియోజకవర్గం నుండి అన్ని హంగులు ఉండటంతో పాటు ఆర్థిక వనరులు, జన సమీకరణ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉన్న రంగాకిరణ్ పేరును దాదాపుగా నిర్ణయించినట్లుగా ఆ పార్టీ శ్రేణుల ద్వారా తెలుస్తోంది. ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గం నుండి బిజెపి తరపున పోటీ చేసేందుకు రంగాకిరణ్ ఆసక్తి చూపుతున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పార్టీ అధ్యక్షుడిగా నియమించక మునుపే జిల్లాలో ప్రతి గ్రామానికి వెళ్లి ప్రజలతో పార్టీ అభిప్రాయాలను పంచుకోవడంతో పాటు ప్రదానమంత్రి నరేంద్రమోడీ కొనసాగిస్తున్న పాలనతో పాటు ప్రవ్యేక పెట్టిన సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం చేశారు. బిజెపిలో కీలకనేతగా ఎదుగుతున్న సమయంలో ఆయనను జిల్లా కమిటి అధ్యక్షుడిగా నియమించడం జరిగింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో పాటు రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం ద్వారా కేటాయించిన నిధులు, వాటి ద్వారా జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను వాటిలో జరిగిన లోటుపాట్లను ఎప్పటికప్పుడు రాష్ట్ర పార్టీ నాయకత్వం దృష్టిఖి తీసుకువెళ్ళారు. రంగాకిరణ్‌కు పార్టీ పట్ల అంకితభావం, నీతి నిజాయితీని గమనించిన రాష్ట్ర పార్టీ నాయకత్వం ఆయనను రాష్ట్ర కమిటీ సభ్యునిగా నియమించడం జరిగింది. అలాగే రాష్ట్ర పార్టీ సూచనల మేరకు రంగాకిరణ్‌ను జాతీయపార్టీ కమిటీ మెంబర్‌గా తీసుకోవడం జరిగింది. ఆనాటి నుండి ఖమ్మం పార్లమెంట్ పరిధిలోని 7 నియోజకవర్గాల్లో విస్తృతంగా పర్యటిస్తూ పార్టీ నాయకులను, కార్యకర్తలను, అనుబంధ సంఘాల కమిటీ నాయకులను సైతం కలిసి తన నిర్ణయాన్ని చెప్పడమే కాకుండా కేంద్రం ప్రభుత్వ ప్రవేశపెట్టిన పథకాలను కూడా గ్రామస్తాయిలో విస్తృత ప్రచారం చేయాలంటూ దిశానిర్దేశం చేస్తూవస్తున్నారు. రంగాకిరణ్‌కు పరిపూర్ణనందస్వామి ఆశీస్సులు కూడా మెండుగా ఉన్నాయి. ఆయన ఆశీస్సులే ఖమ్మం పార్లమెంట్ బిజెపి అభ్యర్థిగా ఎంపికయ్యే అవకాశం కనిపిస్తున్నట్లు పలువురు రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

**– బూతుస్థాయి కమిటీల నియామకంలో కీలకపాత్ర**

బిజెపి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఎన్నికలు సమయం దగ్గర పడుతుండటంతో అన్ని నియోజకవర్గాల్లోని బూతుస్థాయి కమిటీ నియామకం చేయడంలో రంగా కిరణ్ కీలకపాత్ర పోషిస్తున్నారు. కరీంనగర్ ఎంపి పార్టీ మాజీ అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ నిర్వహించిన ప్రజా సంగ్రామయాత్రలో భాగంగా ఈవెంట్స్, ఇన్‌స్ట్రక్షన్ కమీటిల కన్వీనర్‌గా ఉంటూ 40 రోజుల పాటు ఆ యాత్రలో పాల్గొనడం పార్టీ పట్ల ఆయనకున్న అంకితభావం ఏమిటో రాష్ట్ర నాయకత్వం కూడా గమనించింది. పార్టీమెంట్ నియోజకవర్గపరిధిలో ఆర్‌ఎస్‌ఎస్, ఇజ్రా క్షేత్రస్థాయి కమీటీల అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేశారు. సామాన్య మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన రంగాకిరణ్ తొలి నుండి సమాజ సేవ చేసేందుకు అధిక ప్రాధాన్యతనిచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల అవగాహన పెంచుకోవడమే కాకుండా రాష్ట్రంలో గత ప్రభుత్వం అనుసరించిన రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా దీక్షను నిర్వహించడం ఆందోళన కార్యక్రమాలు కూడా చేపట్టారు. ప్రముఖ సినీనటుడు చిరంజీవి ఏర్పాటు చేసిన ప్రజారాజ్యం పార్టీకి ఉమ్మడి ఖమ్మం జల్లాలో కో–కన్వీనర్‌గా పనిచేసిన అనుభవంతో పాటు గ్రామీణస్థాయి నుండి పట్టణ స్థాయి వరకు ప్రజలతో ప్రత్యేక సంబంధాలను నేరిపారు. ఆ అనుభావంతోనే ఆ పార్టీని వీడిన ఆయన బిజెపిలో చేరి పార్టీ నిర్ణయాల మేరకు నడుచుకుంటూ అంకితభావంతో పనిచేస్తూ వచ్చారు. ఈ నేపథ్యంలోనే తెలంగాణ స్వచ్ఛంద సేవ సంస్థల ఫోరం ఏర్పాటు చేయడమే కాకుండా దాని ద్వారా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పనిచేశారు. ప్రజారాజ్యం పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు వికలాంగులకు ట్రైసైకిళ్ళ పంపిణి, పేదలకు బట్టలు, నిత్యవసర సరుకుల క్యాక్రమాన్ని కూడా చేపట్టారు. అలాగే మహిళలు ఒకే వేదికపైకి తీసుకొచ్చేందుకు 2018 నుండి 2022 వరకు లక్షదీపోత్సవక కార్యక్రమాలను నిర్వహించారు. స్థానిక ప్రకాశం స్టేడియం గ్రౌండ్‌ను వేదికగా చేసుకొని ఈ కార్యక్రమం చేపట్టడంతో చేరకున్న మహిళలకు నువ్వుల నునెతో పాటు వత్తులను కూడా ఉచింతంగా అందించి దీపోత్సవాన్ని అంగరంగా వైభవంగా నిర్వహించారు. హిందూధర్మంలో దీపోత్సవ కార్యక్రమం ఎంత ప్రవిత్రమైందో మహిళలకు తెలిసేవిధంగా కొంతమంది వేద పండితుదల ద్వారా ఇప్పించారు. ఇలా అనేక స్వచ్ఛంద సేవ కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు కరోనా మహమ్మరి సమయంలో కూడా రంగాకిరణ్ చేసిన సేవలను గుర్తించి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎంవి.రెడ్డి ఉత్తమసేవ అవార్డును అందచేశారు.

**– ఇంటింటికి అయోధ్య రామయ్య అక్షింతల పంపిణి**

రామజన్మభూమి ఆలయ నిర్మాణ కమిటీ పిలుపు మేరకు ఈ నెల 22వ తేదీన ప్రతిష్టాపన జరగనున్న బాల రాముని విగ్రహం నిర్విఘ్నంగా పూర్తి జరగనున్న నేపథ్యంలో అయోధ్య నుండి వచ్చిన అక్షింతలను కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ఇంటింటికి తిరిగి పంపిణి చేస్తున్నారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో రంగాకిరణ్‌తో ఆర్‌ఎస్‌ఎస్, విశ్వహిందూపరిషత్, హిందువాహిని మహిళమనులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. ఏది ఏమైనా త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ పట్ల అంకితభావం, నీతి నిజాయితీలకు ప్రాధాన్యతనిచ్చే కెవి.రంగాకిరణ్‌ని బిజెపి అభ్యర్థిగా ఆ పార్టీ రాష్ట్ర నాయకత్వం నిర్ణయం తీసుకునే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి.

# ఆరు గ్యారెంటీలను ఖచ్చితంగా అమలుచేస్తాం

**-సారపాక వరదముంపు బాధితులకు శాశ్వత పరిష్కారం చూపుతాం**

**-కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

**బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్)–** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం మేరకు ఆరు గ్యారెంటీల అమలును 100 రోజుల్లో ఖచ్చితంగా చేసి తీరుతామని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ తిరుమలాచారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 46 మందికి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాయం మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రజాప్రభుత్వమని, ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. గోదావరి వరదల సమయంలో ముంపునకు గురయ్యే సారపాకలోని పలు కాలనీలు,



మండలంలోని ముంపు గ్రామాల్లో బాధితులకు శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం కృషిచేస్తుందని, బాధితులకు మెట్ట ప్రాంతంలో ఇందిరమ్మ ఇళ్లను కట్టించి ఇచ్చి సమస్యను పరిష్కరిస్తుందని పాయం పేర్కొన్నారు. కల్యాణలక్ష్మి, షాధీముబారక్ లబ్ధిదారులకు ఇకపై రూ.1,00116లతో పాటు తులం బంగారం ఇస్తుందని తెలిపారు. సీఎంఆర్‌ఎఫ్కు దరఖాస్తు చేసుకున్న 15 మంది దరఖాస్తులను తానే స్వయంగా హైదరాబాద్లో అందించినట్లు తెలిపారు. ఇప్పటికే ప్రభుత్వం మహాలక్ష్మి పథకంలో ఫ్రీబస్ సర్వీస్తో పాటు రాజీవ్ ఆరోగ్యశ్రీ రూ.10లక్షల బీమా పథకాలను అమలుచేసిందని, అభయహస్తం గ్యారంటీలను కూడా త్వరలోనే అమలుచేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తుందని గుర్తుచేశారు. ఇప్పటికే ప్రజాపాలనలో దరఖాస్తులు చేసుకున్న లబ్దిదారుల దరఖాస్తులు ఆన్లైన్ చేయడం జరుగుతుందని, పరిశీలన అనంతరం అమలుకు ప్రభుత్వం శ్రీకారం చుడుతుందన్నారు. అనంతరం పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు ఎమ్మెల్యే పాయంను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వివేక్రామ్, డీటీ రాంనరేష్, ఏవో శంకర్, ఆరలు నర్సింహారావు, ముత్తయ్య, సర్పంచ్లు సిరిపురం స్వప్న, తాటి వీరాంజనేయులు, కొర్సా లక్ష్మి, పోతునూరి సూరమ్మ, లక్ష్మీపురం ఉపసర్పంచ్ పోతురెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మాజీ ఎంపీపీ కైపు రోశిరెడ్డి, కైపు శ్రీనివాసరెడ్డి, మాజీ జడ్పీటీసీ బట్టా విజయ్ గాంధీ, భజన ప్రసాద్, సతీష్, బాదం రమేష్రెడ్డి, కైపు లక్ష్మినారాయణరెడ్డి, పీఏసీఎస్ ఉపాధ్యక్షులు ఆవుల నాగిరెడ్డి, ఇంగువ రమేష్, ఎర్రన్న, బర్ల నాగమణి, మండల అధ్యక్షుడు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు సంక్షేమ సంఘం మండల అధ్యక్షునిగా రామిశెట్టి రాంబాబు



జూలూరుపాడు,సూర్య (మేజర్ న్యూస్)– మున్నూరు కాపు సంక్షేమ సంఘం జూలూరుపాడు మండల అధ్యక్షునిగా రామిశెట్టి రాంబాబు ,ప్రధాన కార్యదర్శిగా మల్లెల నాగేశ్వరరావు, కోశాధికారిగా



రామిశెట్టి నాగేశ్వరరావు లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం జూలూరుపాడు మండల కేంద్రంలోని ఏవిఆర్ ఫంక్షన్ హాల్ లో జూలూరుపాడు మండల మున్నూరు కాపు సంక్షేమసంఘ సమావేశం మున్నూరు కాపు సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు ముత్తినేని రామయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మున్నూరు కాపు సంక్షేమ సంఘం జూలూరుపాడు మండల నూతన కమిటీని సమావేశానికి హాజరైన సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, కోశాధికారులతోపాటు గౌరవ అధ్యక్షులుగా ముత్తినేని రామయ్య, గౌరవ సలహాదారులుగా బాపట్ల మురళి,రోకటి సురేష్ , ఉపాధ్యక్షులుగా గోపు రామకృష్ణ, తాటికొండ వెంకటరాం ప్రసాద్, సహాయ కార్యదర్శిగా ఉసికల వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులుగా మద్దిశెట్టి వంశీ ,మద్దిశెట్టి ప్రకాష్, రెడ్డి బోయిన గోవిందు, వడ్డే సత్యనారాయణ, పాతర్లపాటి వెంకటేశ్వర్లు, బండారు పుల్లారావు, ఆనగంటి ధనవయ్య, పెంటికల వీరబాబు, చౌడం నరసింహారావు, కుప్పాల శ్రీను, ముళ్ళపాటి వెంకటేశ్వర్లు నియమితులయ్యారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బాపట్ల మురళి, నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షులు రామిశెట్టి రాంబాబులను మండల మున్నూరు కాపు సంఘ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు. నూతన అధ్యక్షులు రాంబాబు మాట్లాడుతూ మండలంలో మున్నూరు కాపుల అభివృద్ధికి సంక్షేమానికి తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు.

## ప్రజలు లేని ప్రజా సామాజిక తనిఖీ వేదిక

టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)– మండలం మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో 14 వ విడత సామాజిక తనిఖీ ప్రజలు లేని ప్రజావేదిక కార్యక్రమం గురువారము నిర్వహించారు. 2022,23 కు సంబంధించి ఉపాధి హామీ పథకంలో జరిగిన పనులపై ఆడిట్ కమిటీ సభ్యులు గత సంవత్సరం డిసెంబర్ 26 నుండి జనవరి 10 వరకు పరిశీలన చేశామన్నారు. గ్రామపంచాయతీలలో జరిగిన నివేదికను వివరించారు. ఉపాధి హామీ పథకం సిబ్బంది రికార్డులు సరిగా లేవని తదితర సమస్యలపై కూలీల నుండి ఫిర్యాదులు అందినట్లు ప్రజా వేదికలో తెలిపారు. ఉపాధి హామీ పథకం సిబ్బంది నుండి రికవరీ రూ 28577లు,పెనాల్టీలు రూ 16000లు, క్వాలిటీ కంట్రోల్ కి రిఫర్ చేసిన పనుల సంఖ్య 8 గుర్తించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలోమండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు భూక్యరాధ, అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి రవి , అసిస్టెంట్ విజిలెన్స్ అధికారి, రమణారావు,ఎఎంఇ. కె.అనుష, నాగ ప్రకాష్ , సీనియర్ క్వాలిటీ కంట్రోల్ అధికారి, పాల్వంచ వెంకటేశ్వరరావు , స్టేట్ రిసోర్స్ పర్సన్స్ సురేష్ , మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, కోట వీరబాబు , దుద్దుకూరి బాలరాజు , మండల పంచాయతీ అధికారి గాంధీ , ఏపీఓ కాలంగి శ్రీనివాస్, ఈసీ తిరుపతయ్య,సర్పంచ్ లు, పంచాయతీ కార్యదర్శులు ,సాంకేతిక సహాయకులు క్షేత్ర సహాయకులు, డిస్టిక్ రిసోర్స్ పర్సన్స్ తదితరులు పాల్గొన్నారు.



# కొత్తగూడెం నియోజకవర్గప్రజా సమస్యలు పరిష్కరించాలి





**– సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతి.**

కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – కొత్తగూడెం నియోజకవర్గప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ స్థానిక ఎమ్మెల్యేకి సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో గురువారం వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కొత్తగూడెం నియోజకవర్గంలో చాలా కాలంగా పెండింగ్లో ఉన్న ఇళ్ల స్థలాలకు పట్టాలివ్వాలని, ఆదివాసీలకు ఇతర పేదలు ఎంతో కాలంగా సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని పేర్కొన్నారు. అదేవిధంగా ఏజెన్సీ గ్రామాలకు రోడ్ల సౌకర్యం కల్పించాలని రోడ్ల మధ్యలో అవసరమైన చోటవంతెనలు నిర్మించాలని, తుమ్మలగూడెం పరిధిలోని కిన్నెరసానివాగు ప్రాజెక్ట్ నీటి కాలువలు పొడిగించి బంగారుచిలక వరకు సాగునీరు అందించాలని కోరారు. బంగారుచిలక ఉమ్మడి గ్రామపంచాయతీలో పరిధిలో 381 సర్వేనెంబర్‌లో సాగులో ఉన్న భుములకు పట్టాలు ఇవ్వాలని, పోడుసాగుదారులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయించాలని కోరారు. పెద్దమ్మగుడిలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు ఇప్పించెదుకు కృషి చేయాలని, సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, వారికి మెరుగైన వేతనం వచ్చే విధంగా తమరు కృషి తీసుకోవాలని పేర్కొన్నారు. ఇంకా అనేక విభాగాల్లో పనిచేస్తున్న సంఘటిత అసంఘటిత రంగ కార్మిక సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర నాయకులు, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య జిల్లా కార్యదర్శి కెచ్చల రంగారెడ్డి, రాష్ట్ర నాయకులు చెంద్ర అరుణ, ముద్దా బిక్షం, జిల్లా నాయకులు జాటోత్ కృష్ణ, మాచర్ల సత్యం, నిమ్మల రాంబాబు, ఎస్కే.యాకూబ్ షావలి, పి.సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మ రక్షణకు ఆరోగ్యానికి కరాటే ఎంతో ఉపయోగపడుతుంది




**జిల్లా అడిషనల్ ఎస్పీ విజయబాబు**

కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) – మార్షల్ ఆర్ట్స్ అనేది ప్రతి ఒక్కరికి ఎంతో ఉపయోగము ఆరోగ్యం, ఆత్మ రక్షణ, మానసిక ఉల్లాసానికి, ఎంతో ఉపయోగపడుతుందని అడిషనల్ ఎస్పీ విజయబాబు అన్నారు. గురువారం కొత్తగూడెంలోని స్థానిక క్రీడా మైదానంలో రాష్ట్ర చైనీస్ కుంపూ –కరాటే అసోసియేషన్ ప్రతినిధి ఐ.ఆదినారాయణ, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ప్రతినిధి ఇ.మొగిలి పర్యవేక్షణలో జరిగిన జిల్లా చైనీస్ కుంగ్‌పూ – కరాటే అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా అసోసియేషన్ కమిటీ సభ్యులు కరాటేలో గత 20 యేళ్ళ నుండి పలు కార్యక్రమాలు నిర్వహిస్తు ఎన్నో వందల మందిని ప్రతిభవంతులైన క్రీడాకారులుగా తీర్చిదిద్ది ఎన్నో పథకాలు అవార్డులు గెలుపొంది జిల్లా కీర్తి చాటిన కాశిమల్ల పద్మను అసోసియేషన్‌కు జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చైనీస్ కుంపూ – కరాటే అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన కాశిమల్ల పద్మను జిల్లా అడిషనల్ ఎస్పి విజయబాబు అభినందించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ విజయబాబు మాట్లాడుతూ చదువుతో పాటు ప్రతి ఒక్కరూ ఈ కరాటేను నేర్చుకోవాల్సిందిగా బాల బాలికలకు యువతీ, యువకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా షీ–టీమ్ సబ్ ఇన్స్పెక్టర్ రమాదేవి, కరాటే అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి.కాశీహుస్సేన్ జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్, జిల్లా కిక్‌బాక్సింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి.నిహారిక, జిల్లా యోగా అసోసియేషన్ కార్యదర్శి గమలాపురం సత్యనారాయణ, జిల్లా కరాటే అసోసియేషన్ ప్రతినిధి సదానందం, కోచ్‌లు, సీనియర్ క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇరవెండి భూ బాధితుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తా



**–ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్) – మండల పరిధిలోని ఇరవెండి గ్రామంలో భూ బాధితుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషిచేస్తానని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం భూ బాధితులు, ఐటీసీ అధికారులకు మధ్య జరుగుతున్న పైపులైను పనులు నిలిపివేతకు సంబంధించి ఆరా తీసిన ఆయన గ్రామంలో భూ బాధితులను కలుసుకున్నారు. ఈ మేరకు ఇరవెండికి చెందిన పైపులైను నిర్మాణానికి భూములను ఇచ్చిన భూ బాధితులు తమకు పరిహారం చెల్లించడంలేదని, ఉద్యోగాలు ఇస్తానని ఇవ్వడంలేదని పైపులైను పనులను అడ్డుకున్న విషయాన్ని ఎమ్మెల్యేకు విన్నవించారు. దీంతో ఎమ్మెల్యే పాయం ఐటీసీ అధికారులు, బాధిత రైతుల మధ్య ఈ అంశాన్ని చర్చించి సమస్య పరిష్కారానికి తనవంతు కృషిచేస్తానని వారికి హామీ ఇచ్చారు. భూ బాధితులకు రావాల్సిన నష్టపరిహారం ఇప్పించడంతో పాటు ఐటీసీలో ఉద్యోగాల విషయమై మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని, ఇందుకు ఐటీసీ అధికారులు కూడా బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, లక్ష్మీపురం ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, ఇంగువ రమేష్, కైపు శ్రీనివాసరెడ్డి, బాదం రమేష్రెడ్డి, మాజీ జడ్పీటీసీ బట్టా విజయ్ గాంధీ, మోహనరెడ్డి, భజన సతీష్, ప్రసాద్, శెనగ కిషోర్, ఐఎన్టీయూసీ అనుబంధ సంఘ ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## చుంచుపల్లిలో గడపగడపకు అయోధ్య అక్షింతలు



చుంచుపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – అయోధ్య శ్రీ రాములు వారి అక్షింతలు చుంచుపల్లి మండల అధ్యక్షులు వారణాసి సురేష్, గ్రామపంచాయతీ అధ్యక్షురాలు లక్ష్మీ, కమిటీ సభ్యులు వారణాసి చిన్న వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గురువారం పంపిణి చేశారు. ఈ సందర్భంగా పంచాయితీలోని గ్రామస్తులతో కలిసి గడపగడపకు అక్షింతలు అందజేశారు.

## శ్రీవిద్య పాఠశాలలో ముగ్గుల పోటీలు

కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – వాసవి క్లబ్, వాసవి క్లబ్ వనిత విజయం, శ్రీవిద్య స్కూల్ కొత్తగూడెం వారి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలో బాగంగా గురువారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మోరిశెట్టి భవాని ప్రసాద్, మోరిశెట్టి అనీష్, పల్లపోతు సాయిబాబా, కోదుమూరి శ్రీనివాసరావు, వందన రామారావు, వందనపు శ్రీలక్ష్మి, వల్లాల లిఖిత, భవిరిశెట్టి మనోహర్ ముఖ్య అతిథులుగా పాల్గొని బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని పర్యవేక్షించిన శ్రీవిద్య స్కూల్ యాజమాన్యానికి , ప్రిన్సిపాల్ సార్ బాలాజీకి, వైస్ ప్రిన్సిపాల్ బిందుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవిక్లబ్ కొత్తగూడెం ప్రెసిడెంట్ శ్యాంగోపాల్, వాసవిక్లబ్ వనిత విజయం కొత్తగూడెం ప్రెసిడెంట్ గుబ్బ భార్గవి, సెక్రటరీ భవిరిశెట్టి శైలజ, ట్రెజరర్ గడ్డల సుజాత పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి



బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్) – పేకాటస్థావరంపై పోలీసులు దాడిచేసిన సంఘటన గురువారం సాయంత్రం మండల పరిధిలోని నాగినేనిప్రోలు రెడ్డిపాలెం సమీపంలో జరిగింది. ఎస్సై రాజ్కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... మండల పరిధిలోని నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామశివారులో పేకాటస్థావరంపై దాడిచేసి పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.4వేల నగదు, నాలుగు ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకుని కేసునమోదు చేసినట్లు తెలిపారు. దాడి సమయంలో పేకాట ఆడుతున్న వారిలో కొందరు పరారు కావడంతో వారిని పట్టుకుని కేసునమోదు చేస్తామని ఎస్సై తెలిపారు. ఈ దాడిలో ఎస్సై నాగభిక్షం, పోలీసు సిబ్బంది ఉన్నారు.

## ఆల్బర్ట్ ఆధ్వర్యంలో ఐఎన్‌టీయుసిలోకి పలువురి చేరిక

కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – సత్తుపల్లి జెవిఆర్‌ఓసి సిహెచ్పిలో ఫిట్ మీటింగ్ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఆల్బర్ట్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. జేవిఆర్ ఓసి 2 నుంచి మైనింగ్ స్టాఫ్ ఐఎన్టియుసిలోకి హెడ్‌హెూర్ మెన్లు ఎస్.కె.కాజా, ఎస్.శ్రీనివాస్, టి.రామస్వామి, సిహెచ్.కోటేశ్వరరావు, ఏం.అజయ్, బి.అశోక్, ఈపీ ఆపరేటర్ ఐవి.రెడ్డి యూనియన్‌లో చేరారు. ఈ సందర్భంగా వారిని యూనియన్ కండువాలు కప్పి ఆల్బర్ట్ యూనియన్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జేవిఆర్‌ఓసి సిహెచ్‌పి కార్మికులు డేస్ట్ అలవెన్స్, ఇన్సెంటివ్ సంబంధించిన పలు సమస్యలు ఆల్బర్ట్ తో చర్చించారు. త్వరలోనే యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరిస్తామని ఆల్బర్ట్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రామారావు, పిఎస్.నాగేష్, రాఘవులు, నాగరాజు, జె.రాజేశ్వరరావు, సుబ్రమణ్యం, అప్పారావు, బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.



# సీఎంఆర్ మిల్లింగ్ ప్రక్రియ పూర్తి చేయాలి

**-జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక**

**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్) –** ఈ నెలాఖరు వరకు సీఎంఆర్ మిల్లింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. గురువారం ఐడిఓసి సమావేశపు హాలులో సిఎంఆర్ మిల్లింగ్ ప్రక్రియపై పౌరసరఫరాల అధికారులు, సంస్థ మేనేజర్, మిల్లర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెలాఖరు వరకు మిల్లర్లకు కేటాయించిన లక్ష్యం మేర సీఎంఆర్ మిల్లింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని చెప్పారు. సిఎంఆర్ ప్రక్రియ పై పౌర సరఫరాల అధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలని చెప్పారు. జాప్యానికి తావు లేకుండా మిల్లింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని చెప్పారు. పెండింగ్ ఉన్న మిల్లర్ల నుండి త్వరితగతిన మిల్లింగ్ ప్రక్రియ పూర్తి చేయుటకు ఇతర మిల్లులకు కేటాయింపు చేయాలని పౌర సరఫరాల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాంబాబు, పౌర సరఫరాల అధికారి రుక్మిణి దేవి, పౌరసరఫరాల సంస్థ మేనేజర్ త్రినాధ బాబు, పౌర సరఫరాల శాఖ






నాయబ్ తహసీల్దార్లు, మిల్లర్ అసోసియేషన్ కోశాధికారి ఆనంద్, మిల్లర్లు తదితరులు
అధ్యక్షులు జుగల్ కిషోర్, కార్యదర్శి రాజేందర్, పాల్గొన్నారు.

## వరి పొలాలని పరిశీలించిన ఎఇఓ లక్ష్మణ్ రావు



పినపాక, సూర్య (మేజర్ న్యూస్) – పినపాక మండలం ఈ బయ్యారం కష్టడ్ లొ గల ముక్క సుబ్బారెడ్డి యాసంగి సీజన్లో వరి నాటేసే యంత్రంతో సాగుచేసిన పంట పొలాన్ని పినపాక మండల వ్యవసాయ విస్తరణాధికారి కొమరం లక్ష్మణ్ రావు గురువారం పరిశీలించారు. వరిలో నీరు ఎక్కువ ఉండటం వలన నాచు వచ్చిందని ఈ నాచు నివారణకు వరిమలల్లో నీరు లేకుండా ఎండ కడితే నాచు సనిపోతుందని తెలిపారు. నాచు చనిపోయిన అనంతరం నీళ్లు పెట్టినట్లయితే సరిపోతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో గీదా కొండయ్య, బాబు, అంకిరెడ్డి తదితర రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో ముగ్గుల పోటీలు



**-పాల్గొన్న కౌన్సిలర్ రాజకుమారి**

కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్న్యూస్)– మున్సిపాలిటీ పరిధిలో16వవార్డు న్యూ గొల్లగూడెంలోని ప్రభుత్వ పాఠశాలలో పాఠశాల విద్యార్థులకు గురువారం ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగినది. కార్యక్రమంలో కౌన్సిలర్ మాచర్ల రాజకుమారి పాల్గొని మాట్లాడుతూ చిన్న పిల్లల్లో ఎంతో ఉత్సహాన్ని నింపుతూ, వారి ఎంతో ముందుకి తీసుకు వెళు న్న స్కూల్ ప్రిన్సిపల్ జరినకి అభినందనలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు, ఇంకా ఎన్నో జరపాలని ఆకాక్షించారు. అనంతరం ముగ్గులు వేసిన చిన్నారు లకి బహుమతులు ఇచ్చి వారికి అభినందనలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ జరీనా,పాషా వార్డు పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో పనిచేస్తూ వృత్తిలో మంచిపేరు తెచ్చుకోవాలి

**– కారుణ్య నియామకాల ముఖాముఖిలో ఏజిఎం శ్రీనివాసరావు**

కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్న్యూస్) – కారుణ్య నియామకం ద్వారా ఉద్యోగం పొందే వారసులు క్రమశిక్షణతో కష్టపడి పనిచేస్తూ వృత్తిలో మంచి పేరు తెచ్చుకోవాలని ఏజిఎం (పర్సనల్) కే.శ్రీనివాసరావు పేర్కొన్నారు. సింగరేణి కార్పొరేట్ పరిధిలోని వివిధ డిపార్ట్మెంట్ లలో పని చేస్తూ మెడికల్ ఇన్వాలిడేషన్ అయి కారుణ్య నియమక ఉద్యోగము కొరకు ధరఖాస్తు చేసుకున్న ఉద్యోగులకు, వారసులకు జిఎం (పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్సి కే.బసవయ్య ఆదేశాల మేరకు గురువారము సింగరేణి ప్రధాన కార్యాలయ క్యాంటిన్లో ముఖాముఖి నిర్వహించారు. ఈ కార్యక్రమములో ధరఖాస్తు చేసుకున్న ఉద్యోగులకు/వారసులను ఆయా డిపార్ట్మెంట్లకు సంబందించిన అధికారుల, ఉద్యోగుల, సాక్షుల సమక్షములో ముఖాముఖి నిర్వహించి వారసుల యొక్క వివరాలను నమోదు చేశారు. ఈ సంధర్భముగా ఏజిఎం మాట్లాడుతూ ముఖాముఖి నిర్వహించిన తరువాత వైద్య పరీక్షలు నిర్వహించి తదనంతరం వారసులకు కారుణ్య నియామక పత్రాలను అందచేస్తామని తెలిపారు. ఈ ముఖాముఖిలో ఉద్యోగం పొందే వారసులకు ఉద్యోగంలో చేరిన తరువాత ఎటువంటి నాగాలు చేయకుండా క్రమ శిక్షణతో కష్టపడి పనిచేస్తూ వృత్తిలో మంచి పేరు తెచ్చుకోవాలని, ఇంటర్నల్ పరీక్షలలో అర్హత సాధించి ఉన్నత స్థాయిలకు చేరాలని తెలిపారు. ఈ కార్యక్రమములో ఏసిఎంఓ విక్టర్ వందనం, డిజిఎం (సివిల్) రాజశేఖర్, డివై.పిఎం బి.సుశీల్కుమార్, ఎస్ఈ(ఈ అండ్ ఎం) ఎన్.నరేంద్రకుమార్, డివై.ఎస్ఈ (సివిల్) రవికుమార్, డిప్యూటీ సూపరింటెండెంట్ శైలజ, జూనియర్ అసిస్టంట్ సాయిస్వప్నిల్, సంబంధిత డిపార్ట్మెంట్ల అధికారులు, కారుణ్య నియమక ఉద్యోగము కొరకు ధరఖాస్తు చేసుకున్న ఉద్యోగులు, వారి వారసులు పాల్గొన్నారు.



## వడ్డే ఓబన్న జీవితం స్ఫూర్తిదాయకం

**- జయంతి వేడుకల్లో అదనపు కలెక్టర్ డాక్టర్ రాంబాబు**



కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్న్యూస్) – వడ్డే ఓబన్న జీవితం స్ఫూర్తిదాయకమని అదనపు కలెక్టర్ డాక్టర్ రాంబాబు తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో వడ్డే ఓబన్న 217వ జయంతి వేడుకలు నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, ఓబన్న చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో వడ్డే ఓబన్న నిర్వహించిన పాత్ర అనిర్వచనీయమైనదని చెప్పారు. తొలి తరం స్వాతంత్ర్య సమరయోధుడైన వడ్డే ఓబన్న జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించడం సంతోషమని, ఆయన అందించిన స్ఫూర్తి మనమందరం స్మరించుకోవాలని అన్నారు. వడ్డే ఓబన్న జీవితం మనందరికీ ఆదర్శమని, వారి విలువలు, సూచనలు పాటిస్తూ మెరుగైన సమాజ నిర్మాణం కోసం మనమంతా కృషి చేయాలని అదనపు అన్నారు. మహనీయులు చేసిన గొప్ప పనులను స్మరించుకోవడానికి వడ్డే ఓబన్న జయంతిని అధికారికంగా నిర్వహించుకోవడం జరుగుతుందని చెప్పారు. ఇలాంటి వేడుక నిర్వహణ వల్ల వారి పోరాట స్ఫూర్తి, విలువలు నేటి తరానికి తెలుస్తాయని అన్నారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి ప్రధాన సహచరుడిగా బ్రిటిష్ ఇండియా కంపెనీకి వ్యతిరేకంగా చేసిన పోరాటంలో ఆయన పోషించిన పాత్ర ఒక చరిత్ర అని అన్నారు. ఆనాటి కాలంలోనే ఆయన నిస్వార్థ విలువలు పాటిస్తూ దేశం కోసం పోరాటం చేశారన్నారు. వడ్డే ఓబన్న నిరంతరం కష్టపడే తత్వంతో జీవితాంతం చెడుపై పోరాటం చేస్తూ గడిపారని వారు చేసిన సేవలను మనం గుర్తు చేసుకుంటు వారు అందించిన విలువలు పాటించాలని తెలిపారు. మహనీయుల ఆశయాలకు మనందరం కకిసికట్టుగా సమ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి ఇందిర, వడ్డెర సంగం జిల్లా అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు, యువత జిల్లా అధ్యక్షులు బోడాసు కనకరాజు, రాష్ట్ర కార్యదర్శి దుర్గారావు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గండికోట దేవేందర్, గుర్రం శ్రీనివాస్, పెనుగొండ సాంబశివరావు, డైరెక్టర్ కుంచపు కాశీ, కుమార స్వామి, వల్లెపు సాయిరాం, ముద్దంగుల వెంకటేశ్వర్లు, బిసి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ గౌడులను షెడ్యూల్ ట్రైబల్ గా గుర్తించాలి

**–కలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన గౌడు సంఘ నాయకులు**

కొత్తగూడెం,సూర్య (మేజర్న్యూస్)–తెలంగాణా ఏజెన్సీ లో అనాదిగా నివసిస్తున్న గౌడులకు షెడ్యూల్ ట్రైబల్ లుగా రాజ్యాంగంలో పొందు పరిచ్చిన చట్టాలు ప్రకారం తక్షణమే ప్రభుత్వం షెడ్యూల్ ట్రైబల్ సర్టిఫికెట్ ఇవ్వాలని ఏజెన్సీ గౌడు సంక్షేమ సంఘ జిల్లా అధ్యక్షులు నరాటి ప్రసాద్ జిల్లా కలెక్టర్ ప్రియాంక ని కలిసి వినతిపత్రం అందచేశారు. గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ని కలిసి సమస్యను వివరించారు. తెలంగాణా పునరవిభజన చట్టంలో ఏజెన్సీ గౌడు ఎస్టి అని పేర్కొన్నారని, గత అసంబ్లీ సమావేశంలో ఎమ్మెల్యే గా రేవంత్ రెడ్డి అసంబ్లీ లోఏజెన్సీ గౌడులు ఎస్టిలు అని షెడ్యూల్ ట్రైబల్ సర్టిఫికెట్ ఇవ్వాలని ఆనాటి సిఎం కెసిఆర్ను డిమాండ్ చేశారని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి నూతన ముఖ్యమంత్రి అయ్యారు కాబట్టి ఈ సమస్య పై స్పందించి షెడ్యూల్ ట్రైబల్ సర్టిఫికెట్ ఇవ్వాలి అని నరాటి ప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో గౌడు సంఘ జిల్లా నాయకులు కాసుల శ్రీనివాస్. బుర్ర వెంకటేశ్వర్లు. భరద్వాజ్ రాంబాబు. కందుల సుబ్బారావు.రావుల రవి. ముత్యం సాంబయ్య. పగలబోయినా శ్రీను. చేనుగొని రమేష్. జి నాగరాజు.యాసరపు జానయ్య. పాల్గొన్నారు



# హైస్కూల్ ఆవరణలో సంక్రాంతి ముగ్గుల పోటీలు

### -గెలుపొందిన వారికి బహుమతులు అందించిన
### -డిసిసి అధ్యక్షుడు పువాళ్ళ,టిపిసిసి సభ్యులు రాయల

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండల పరిధిలోని వాసవి క్లబ్ కపుల్స్, వాసవి క్లబ్ 20 20, వాసవి క్లబ్ 2023 నేలకొండపల్లి సంయుక్త ఆధ్వర్యంలో సంతూర్ వారి సౌజన్యంతో ఉదయ్ సాయి ఏజెన్సీ ప్రొప్రైటర్ మాటూరి సుబ్రహ్మణ్యం చెరువు మాదారం హైస్కూల్ ఆవరణలో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు.ఈ ముగ్గుల పోటీలలో 60 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చిన పువ్వా ళ్ళ దుర్గాప్రసాద్ చేతుల మీదగా ప్రథమ బహుమతి అందించడం జరిగినది.ద్వితీయ బహుమతి నాగమణి టి పి సి సి సభ్యులు రాయల నాగేశ్వరావు చేతుల మీదగా అందించడం జరిగినది.తృతీయ బహుమతి ఉమ్మడి ఖమ్మం జిల్లా గవర్నర్ గుమ్మడవల్లి శ్రీనివాస్ చేతుల మీదగా అందించడం జరిగినది.పది కన్సోలేషన్ బహుమతులు పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు డిస్టిక్ ఆఫీసర్స్ జిల్లా క్యాబినెట్ ట్రెజరర్ మా సెట్టి వరప్రసాద్ బూ ర్లే పుల్లారావు,దోసపాటి చంద్రశేఖర్,బోనగిరి యుగంధర్,షరాబు పవన్ కుమార్,రీజన్ చైర్మన్ గల్లా కృష్ణారావు,రీజియన్ సెక్రటరీ కొత్త కరుణ,జోన్ చైర్మన్ కొత్త రమేష్,క్లబ్ అధ్యక్షులు మాటూరి శేషగిరిరావు,గల్లా మధు,గేల్లా రామకృష్ణ, కార్యదర్శులు పసుమర్తి శ్రీనివాస్,గల్లా శ్రీనివాస్, కోశాధికారులు కర్లపాటి భాస్కర్,గేల్లా సత్యం చేతుల మీదగా అందించారు.న్యాయ




నిర్ణయతులగా ఎంపీటీసీ కనుమర్లపూడి పుష్పలత, గ్రామ సర్పంచి ఈఊరి సుజాత వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి ఎంపీటీసీ బొడ్డు బొందయ్య,జిల్లా కాంగ్రెస్ నాయకులు బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల అంజని మామిడి వెంకన్న,రవి, గుడిబైన వెంకటేశ్వర్లు, రామకృష్ణ తదితరులు వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి పూర్తి సహకారాలు అందించిన స్కూలు యాజమాన్యానికి గ్రామ సర్పంచి ఈఊరి సుజాత – శ్రీనివాస్ రెడ్డి కి,గ్రామ సిబ్బందికి కనమర్ల నారాయణరావు కి ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథులకు వాసవి క్లబ్ సభ్యులకు గ్రామ లీడర్స్ కి ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు అభినందనలు తెలియజేసిన వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ (ఎం) నేలకొండపల్లి వర్తక సంఘం అధ్యక్షులు రేగూరి హనుమంతరావు.

# పిల్లలు తల్లిదండ్రుల ఆశయాలను నిజం చేయాలి

### – మోడల్ స్కూల్లో సంక్రాంతి సంబరాలు, – పాల్గొన్న ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

తల్లిదండ్రుల ఆశయాలను, కలలను పిల్లలపై తల్లిదండ్రులు పెట్టుకున్న ఆశలను నిజం చేయాలని ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్ ఆకాంక్షించారు. పెనుబల్లి మండలం టేకులపల్లి ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో నిర్వహించిన సంక్రాంతి సంబరాల ముఖ్యఅతిథిగా సత్తుపల్లి శాసనసభ్యులుమట్ట రాగమయి దయానంద్ పాల్గొన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని వివిధ రంగాలలో భవిష్యత్తులో కోరుకున్న గమ్యాలకు చేరుకోవాలని తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని విద్యార్థినీ విద్యార్థులకు ఎమ్మెల్యే రాగమయి ఆశీస్సులు అందించి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. పాఠశాలలో జరిగిన క్రీడా పోటీలలో గెలుపొందిన జట్టులకు బహుమతులు ప్రధానం చేశారు. పాఠశాలలోని ల్యాబ్ లను, ఐటీ, బ్యూటీ హాబ్ లను పరిశీలించారు. ఆదర్శ పాఠశాలను



ఆదర్శవంతంగా నిర్వహిస్తున్న ప్రిన్సిపల్, అధ్యాపక బృందాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో సోమరాజు సీతారామారావు, కీసర శ్రీనివాస్ రెడ్డి, బొర్రా కోటేశ్వరావు, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, అలుగోజు చిన్నస్వామి, మిట్టపల్లి కిరణ్ కుమార్, పంది వెంకటేశ్వరావు, మాలోతు రాధాకృష్ణ, గూడూరు మాధవరెడ్డి, సర్పంచ్ రాచూరి జయమ్మ, వంగ ఝాన్సీ నిరంజన్ గౌడ్, శీలం వెంకటేశ్వర రెడ్డి, పసుమర్తి విశ్వనాథ్, దొంతు మాధవరావు, బానోతు భీమా, ఈడ కమలాకర్, గోగినేని రమేష్, వంగా దామోదర్ రావు, మేకతోట్టి కాంతయ్య, కాకా వెంకటేశ్వర్లు, వీరబోయిన ప్రకాష్, కర్రి కమలాకర్, కావిటి సత్యనారాయణ, కావిటి శ్రీను, చీకటి చిన్న నరసింహారావు, మల్లెల రాజా, గోదా చెన్నారావు, సీఐ హనోక్, ఎస్సై జి. సూరజ్, కళాశాల ప్రిన్సిపల్, సీఎమ్ఓ, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ యువజనోత్సవాలకు జిల్లా నుంచి ఏడుగురు ఎంపిక

### -నాసిక్ చేరుకున్న జిల్లా బృందం..!!, -నేటి నుంచి 16 వరకు ఉత్సవాలు
### -బోదులబండ కు చెందిన సుధీర్ కుమార్ టీమ్ లీడర్

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**




స్వామి వివేకానంద జయంతి ని (జాతీయ యువజన దినోత్సవం) ను పురష్కరించుకుని యువజనోత్సవాలు నిర్వహిస్తున్నారు.కేంద్ర ప్రభుత్వం ఆధీనంలోని కేంద్ర కీడల మరియు యువజన వ్యవహారాల శాఖ, నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో మహారాష్ట్రం లోని నాసిక్ లో 27 వ జాతీయ యువజనోత్సవాలు శుక్రవారం నుంచి ఈ నెల 16 వరకు నిర్వహించనున్నారు. ఉత్సవాలను ప్రధాని మోడీ ప్రారంభించనున్నారు.దేశ వ్యాప్తంగా 7.500 మంది ప్రతినిధులను ఎంపిక చేశారు.అందులో భాగంగా ఖమ్మం ఉమ్మడి జిల్లా నుంచి ఏడుగురు ప్రతినిధులను ఎంపిక – చేశారు.నేలకొండపల్లి మండలం లోని బోదులబండ కు చెందిన నెహ్రూ యువకేంద్రం వాలంటీర్ సంద సుదీర్ కుమార్ ను ఇన్చార్జిగా ఎంపిక చేశారు.ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి డి వెంకట గణేష్,జి అఖిల్, సాయి శ్రీనిక,జీ వసంత శేష సాయి,కనకపుడి అఖిల, తునికి పాటి తిరుమల చారి లను ఎంపిక చేశారు. వీరికి టీం లీడర్ గా సుధీర్ కుమార్ ను నియమిస్తూ నెహ్రూ యువజన కేంద్రం అధికారులు ఉత్తర్వులు జారిచేశారు.ఈ మేరకు గురువారం నాసిక్ టీం చేరుకున్నారు.ఈ సందర్భంగా టీం లీడర్ సుధీర్ కుమార్ మాట్లాడుతూ... దేశ సంస్కృతి సంప్రదాయాలతో పాటు వివిధ చేతి వృత్తుల పై ఉత్సవాలలో అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.

# వ్యాపారస్తులకు అడ్డాగా మారిన సీసీఐ కొనుగోలు కేంద్రం

### –పేరుకే మద్దతు ధర వెనుక మాత్రం రైతుల వద్ద దోపిడి..
### –రైతులు తెచ్చిన పత్తి తిరస్కరణ...



**ముదిగొండ సూర్య మేజర్ న్యూస్:–** ముదిగొండ మండల పరిధిలోని న్యూలక్ష్మీపురం సమీపంలో జిన్నింగ్ మిల్ లో వ్యాపారస్తులకు అడ్డాగా మారిన సీసీఐ కొనుగోలు కేంద్రం సీసీఐ కొనుగోలు కేంద్రంలో రైతుల అమ్మకానికి తెచ్చిన పత్తి అడ్డగోలుగా తరుగు పేరుతో దోపిడీ సీసీఐ కొనుగోలు కేంద్రంలో వ్యాపారస్తులకు ఉన్న ప్రాముఖ్యత రైతులకు లేని వైనం కొనుగోలు కేంద్రం ప్రారంభమైన నాటనుండి తరుగు పేరుతో దోపిడీకి గురవుతున్నామంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతులు దిక్కుతోచని స్థితిలో సీసీఐ కొనుగోలు కేంద్రంలో నష్టపోయి పత్తి అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆరోపిస్తున్న రైతులు.

# నూతన ఆంగ్ల సంవత్సర కానుకగా గోశాలకు దాణా వితరణ కార్యక్రమం



**సూర్య మేజర్ న్యూస్**

శ్రీ స్థంభాద్రి సేవా సమితి వారి ఆధ్వర్యంలో స్థానిక గొల్లగూడెం లోని ఓమ్ శ్రీకృష్ణ గోశాల వారికీ మార్గశిర మాసం బహుళ అమావాస్య తిథి (నూతన ఆంగ్ల సంవత్సరం ప్రారంభ అమావాస్య కానుకగా ) పురస్కరించుకొని నగర పెద్దలు, స్థానిక దాల్ మిల్ యజమానులు, గో ప్రేమికులు, సేవా సమితి సభ్యుల ద్వారా సేకరించిన రూ.55,000/–ల విలువ గల గో దాణాను మరియు గోశాలలో శ్రీ చెరుకూరి రామారావు గారిచే రూ.15,000/–లు గరకుస్థంభం ఏర్పాటుకు సంభందించిన విరాళములను శ్రీ స్థంభాద్రి సేవా సమితి వారు దాతల పక్షనా వితరణ చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో సేవా సమితి కన్వీనర్ తూములూరి లక్ష్మీ నరసింహారావు, కార్యదర్శి పెనుగొండ శ్రీనివాసరావు సభ్యులు పల్లా లింగయ్య, సూరినేటి మల్లేశం, పెనుగొండ సాయికుమార్, చల్లా రమేష్, వజినేపల్లి నరసింహ రావు, జల్లేపల్లి శ్రీరాంరావు, గ్రందే సురేష్, %ా%. ఉమా శంకర్, బజ్జూరి రమణారెడ్డి, గజ్జి సూర్యనారాయణ, ఈద్దెగాని నాగేశ్వర రావు, సిరికొండ వెంకటేశ్వర్లు, సోమారపు సుధీర్, చెరుకూరి రామారావు, పెనుగొండ రామ్మోహనరావు,పల్లా సురేంద్రనాధ్, శ్రీనివాసరెడ్డి తదితరులతో పాటు గోశాల భాద్యులు శ్రీ కేసా హనుమంతరావు, ఓం నారాయణ, చైన్సింగ్ రాజపురోహిత్ గార్లు దాతలందరకు ధన్యవాదములు తెలిపి, గోప్రేమికులకు, దాతలందరకు అన్నప్రసాద వితరణ చేసినారు. శ్రీ స్థంభాద్రి సేవా సమితి, ఖమ్మం.

# విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన కాటేపల్లి



**కల్లూరు జనవరి11(సూర్య న్యూస్):** మండల పరిధి జడ్పీహెచ్ఎస్ చంద్రుపట్ల స్కూల్ నందు సంక్రాంతి సందర్భంగా బాలికలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలకు ప్రసన్న లక్ష్మీ ఏజెన్సీ, కోకో కోల కంపెనీ తరఫున కాటేపల్లి రజనీకాంత్ ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు పాఠశాల విద్యార్థులకు బహూకరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కాటేపల్లి రజనీకాంత్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# వికసిత్ భారత్ కార్యక్రమాన్ని నీరు కారుస్తున్న అధికారులు...మల్లి కార్జున్

కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)....

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల పై గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు ఏమాత్రం అవగాహన లేదని అధికారులు నిర్లక్ష్యం చేయకుండా ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా రాష్ట్ర ప్రభుత్వ అధికారులు చొరవ చూపాలని బీజేపీ పార్టీ మండల కన్వీనర్ తుప్పతి.మల్లికార్జున్ కోరారు.కేంద్ర ప్రభుత్వం అనేకమైన పథకాలు గ్రామాలలో అమలు జరుగుతున్నాయని ప్రధానంగా బియ్యం,వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం,నర్సరీలు,శ్మశాన వాటిక ,,ఉపాధి హామీ పనులకు నిధులు అనేకమైన వాటిపై ప్రచార చేయక రాష్ట్ర పథకాలు అనుకుంటున్నారని అన్నారు.ప్రచార వాహనం ప్రతి గ్రామానికి వెళ్లి ఉచితంగా ఇచ్చిన ఉజ్వల గ్యాస్ లాంటి గురించి వివరించాలని అన్నారు. తనికెళ్ల గ్రామములో గురువారం నిర్వహిం చారు.ఈ సందర్భంగా మల్లికార్జున్ మాట్లాడుతూ కేంద్రం నుంచి పంపించిన అటువంటి ప్రచార వాహనాన్ని దగ్గరుండి పంచాయతీ కార్యదర్శులు చూసుకోవాల్సి ఉండగా. పంచాయతీ కార్యదర్శులు ఏలాంటి సంబంధం లేదంటూ చేతులెత్తేస్తున్నారు అని అన్నారు. ఇది ఏంటి అని ప్రశ్నిస్తే ప్రజాపాలన దరఖాస్తులు ఆన్లైన్ చేస్తున్నామంటూ కుంటి సాగు చెప్తున్నారు. కనీసం వచ్చిన అధికారులు కూర్చోటానికి కుర్చీలు కూడా సమకూర్చకుండా పూర్తిగా ఈ కార్యక్రమాన్ని రాష్ట్రంలోని ప్రభుత్వ అధికారులు నీరుగారిచే ప్రయత్నం చేస్తున్నారని



మండిపడ్డారు. ఈ కార్యక్రమం గురించి తమకేమీ తెలియదు పలుమార్లు ఫోన్ చేసినా గాని స్పందించట్లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధించి వచ్చిన కోఆర్డినేటర్స్ అధికారులు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అటువంటి పథకాలు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ మేనేజర్ రాజశేఖర్ రెడ్డి, పెద్దగోపతి పిహెచ్సి డాక్టర్ జాన్సన్, అంగన్వాడి సూపర్వైజర్ విజయలక్ష్మి, ఐకెపి సెంటర్ సి సి సునీత ప్రియ , ఏవో శ్రీనివాసరావు, బిజెపి కార్యకర్తలు మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు కవిడ రాంబాబు, మండల ఎస్టీ సెల్ ధర్మసోత్ వెంకన్న, మండల ఓబీసీ అధ్యక్షులు గంజిపోయిన రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## చిమ్మపుడి గ్రామంలో కరుణ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో –వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

రఘునాథపాలెం



సూర్య మేజర్ న్యూస్

జనవరి 11 రఘునాథపాలెం మండలం చిమ్మపుడి గ్రామంలో దావీదు చర్చిలో నూతన సంవత్సర ప్రత్యేక ప్రార్థనలు ఏర్పాటు చేసి వృద్ధులకు వితంతువులకు కరుణ స్వచ్ఛంద సేవ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు రెవ. డా!!కొమ్ము బాబురావు నూతన సంవత్సర ప్రార్థన కూడిక అనంతరం దుప్పట్లు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రెవరెండ్ డాక్టర్ బాబురావు మాట్లాడుతూ క్రీస్తు ప్రభువు చెప్పిన విధంగా నిన్ను వలే నీ పొరుగు వారిని ప్రేమించండి. వస్త్రంలు లేని వారికి వస్త్రములు ఇవ్వండి. ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టండి. రోగిగా ఉంటే పరామర్శించండి అని క్రీస్తు చెప్పిన బోధనలు ప్రకారం ఈ ఉచిత సేవ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని సంస్థ వ్యవస్థాపకులు రెవరెండ్ డాక్టర్ బాబురావు అన్నారు ఈ కార్యక్రమంలో పాస్టర్ యేహేజ్కేల్ , బ్రదర్ రామారావు, దావీదు, డేవిడ్, పాస్టరమ్మ కరుణమ్మ చిమ్మపుడి గ్రామస్తులు సంఘస్తులు విశ్వాసులు పాల్గొనీ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మాజీ ఎమ్మెల్యే సండ్ర పరామర్శలు

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...



మాజీ ఎమ్మెల్యే సండ్ర పరామర్శలు.పెనుబల్లి మండలంలో పలు గ్రామాల్లో సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్రా వెంకట వీరయ్య పలు కుటుంబాలను పరామర్శించారు. గురువారం ఎడ్ల బంజర, వి.ఎం.బంజర్ అడవి మల్లేల గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన కుటుంబాలను పరామర్శించారు. వియ్యం బంజర గ్రామానికి చెందినకల్లూరు సీడీసీ చైర్మన్ ముక్కర భూపాల్ రెడ్డి కుమారుడు సాయి రాజీవ్ రెడ్డి ఇటీవల అమెరికాలో రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా ఆయన్ని స్వగ్రామంలో పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే మాజీ ఎంపీపీ జడ్పిటిసి గొల్లమందల సుజాత, అడవి మల్లెలలోని మారోజు ధనలక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి చిత్రపటాలకి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లక్కినేని అలేఖ్య వినీల్, జడ్పిటిసి చెక్కిలాల మోహన్రావు, కనగాల వెంకట్రావు, కనగాల సురేష్ బాబు, మందడపు.అశోక్ కుమార్, చెక్కిలాల. లక్ష్మణరావు, పెనుబల్లి సర్పంచ్ తేజావత్ తావునాయక్, భూక్య ప్రసాద్ కర్నాటి వీరభద్ర రెడ్డి, ఆవిటి మారేశ్వరావు, బండారుపల్లి నాగేశ్వరరావు, టీ.వీ.రామారావు, ఎడ్ల సుబ్బారావు, కొప్పుల గోవిందరావు, చింతనిప్పు శ్రీనివాసరావు, దొడ్డపనేని రవికుమార్. కోమటి ప్రసాద్, మల్లెల శ్రీను, ఆళ్ల.అప్పారావు, తాళ్లూరి శేఖర్ రావు, తన్నీరు కృష్ణ, కొత్త గుండ్ల అప్పారావు, కాకటి ప్రకాష్ రావు, ఏటుకూరు సత్యనారాయణ, ఏటుకూరి వెంకట అప్పారావు, ఏటుకూరు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## సాయి విద్యానికేతన్‌లో ముందస్తు సంక్రాంతి సంబరాలు:

ఏన్కూరు సూర్య మేజర్ న్యూస్:



ఏనుకూరులోని సాయి విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గురువారం ముందస్తు సంక్రాంతి సంబరాలను ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు రంగురంగుల ముగ్గులను వేశారు. సాంస్కృతిక సాంప్రదాయాలు సంక్రా ంతి పర్వదిన విశిష్టతను తెలిపే విధంగా విద్యార్థులు పలు సాంస్కృ తిక కార్యక్రమాలు నిర్వహించారు. నృత్యాలు చేశారు. రైతుల వేషధారణలో విద్యార్థులు అలరించారు. పల్లె వాతావరణం, పాడి పంటలు, పిండి వంటలు, ముగ్గుల పోటీలు, గాలిపటాలు, కోడిపం దాలు, తదితర వాటిని వివరిస్తూ విద్యార్థులు కళా ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బి ఇంద్రారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 15న కేంద్ర మంత్రి బి.ఎల్ వర్మ ఖమ్మం జిల్లా పర్యటనను జయప్రదం చేయండి

–బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గుత్తా వెంకటేశ్వర్లు

రఘునాథపాలెం సూర్య మేజర్ న్యూస్




జనవరి 11 రఘునాథపాలెం మండలం చిమ్మపుడి గ్రామంలో ఈనెల 15న కేంద్రమంత్రి బిఎ ల్. వర్మ 1: 45గంటలకు ఖమ్మ ం చేరుకుని బిజెపి జిల్లా సెక్రెటరీ శ్యామ్ రాథోడ్ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ కార్యక్రమంలో పాల్గొం టారు అనంతరం 3:30 గంటల కు రఘునాథపాలెం మండలం చిమ్మపుడి గ్రామంలో ఏర్పాటు చేసిన భారత్ సంకల్పయాత్రలో కేంద్రమంత్రి బిఎల్. వర్మ పాల్గొంటారని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గుత్తా వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల ప్రజలు భారత్ సంకల్ప యాత్రను జయప్రదం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు

## పాఠశాలలకు సంక్రాంతి సెలవులు:



ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్:

పాఠశాలలకు సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గురువారం నుంచి సెలవులు ప్రకటించారు. దీంతో విద్యార్థులు పాఠశాలలు, హాస్టళ్ళ నుంచి ఇళ్లకు వెళ్లిపోయారు. ఈనెల 17వ తేదీ వరకు సంక్రాంతి సెలవులు ఇచ్చారు. ఇళ్ళ కు వెళ్లే ముందు విద్యార్థులు పరస్పరం సంక్రాంతి శుభాకాంక్షలు చెప్పుకున్నారు. బై బై చెప్పుకుంటూ తమ తమ ఇళ్లకు వెళ్లిపోయారు పలు పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలను జరుపుకున్నారు.

## నేరడ గ్రామంలో గ్రేస్ సర్వీస్ ఆధ్వర్యంలో బోరింగ్ ఏర్పాటు



చింతకాని సూర్య మేజర్ న్యూస్:–

మండలం పరిధిలోని నేరడ గ్రామంలో గ్రేస్ సర్వీస్ సంస్థ ఆధ్వర్యంలో చింతకాని వెళ్లే మెయిన్ రోడ్డు పక్కన సెవెంత్ డే చర్చి దగ్గరలో ఉన్న ప్రజలకు నీటి అవసరాలు దృష్ట్యా 50,000 రూపాయలతో చేతి పంపు బోరింగ్ ఏర్పాటు చేశారు ఈ రోజు గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ గొర్రెముచ్చు ఈశ్వరమ్మ దూసరి గోపాలరావు చేతి పంపు బోరును కొట్టి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో గ్రేస్ సర్వీస్ సంస్థ సొసైటీ ప్రతినిధి జాన్ నున్నా తాజుద్దీన్ మంకెన నాగేశ్వరావు పెరిక ప్రభాకర్ పెరిక గోవిందరావు కనకపూడి రాములు కనకపుడి ధర్మయ్య గుండెపోగు పురుషోత్తం పెరిక వెంకటి పెరిక శంకరరావు కనకపుడి వెంకటి కోట బుచ్చాలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు పట్టభద్రులు దరఖాస్తు చేసుకోవాలి




**– జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల**

కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్‌న్యూస్) – వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గంకు జరుగనున్న ఉప ఎన్నికకు సంబంధించి ఓటరు నమోదుకు పట్టభద్రులు దరఖాస్తులు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. గురువారం పట్టభద్రులు ఓటు హక్కు నమోదుపై ఐడిఓసి కార్యాలయంలో ఆర్డీఓలు, తహసీల్దార్లు, ఎంపిడిఓ లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల నియోజక వర్గానికి సంబందించి ఓటర్ నమోదు దరఖాస్తులు స్వీకరణ, పరిష్కారంలో ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటించాలన్నారు. ఓటర్ నమోదు గురించి ఓటర్లకు సహాయ రిటర్నింగ్ అధికారులు, డిసిగ్నేటెడ్ అధికారులు సమగ్ర అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రతి వారం నియోజక వర్గాల వారీగా రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి ఓటర్ జాబితా రూపకల్పన పై వివరించాలన్నారు. వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల నియోజక వర్గానికి సంబందించి అర్హులైన పట్ట భద్రులు ఫారం 18 లో ఫిబ్రవరి 6 వతేదిలోగా దరఖాస్తు చేయాలన్నారు. ఫిబ్రవరి 24 న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురణ చేస్తామని తెలిపారు.



ముసాయిదా ఓటరు జాభితా ప్రకటన తదుపరి ఫిబ్రవరి 24వ తేది నుండి మార్చి 14వ తేది వరకు అబ్యంతరాలు స్వీకరిస్తామని, మార్చి 29వ తేదీ వరకు వచ్చిన అన్ని క్లెయిమ్స్ పరిష్కరించి, ఏప్రిల్ 4వ తేదీన తుది ఓటరు జాభితా ప్రకటిస్తామని చెప్పారు. నవంబర్ 1, 2023 అర్హత తేదీకి 3 సంవత్సరాల ముందు అనగా నవంబర్ 2, 2020 నాటికి ఓటరుగా నమోదయ్యే వ్యక్తులు డిగ్రీ పూర్తి చేసి ఉండాలని పేర్కొన్నారు. డిగ్రీ ఫలితాలు ప్రకటించిన తేదీ అనగా నవంబర్ 1, 2023 నాటికి గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుండి పట్టభద్రులై ఉండాలని, అందుకు సంబంధించిన ధృవీకరణ పత్రాలు డిజిగ్నేటెడ్ అధికారి లేదా గెజిటెడ్ అధికారులచే ధృవీకరణతో దరఖాస్తు చేయాలన్నారు. చిరునామా కొరకు ఓటరు నమోదు ఫారంతో పాటు ఎపిక్ కార్డు, ఆదార్‌కార్డు జిరాక్స్ ప్రతులు జతపరచాలని చెప్పారు. పట్టభద్రుల నూతన ఓటరు జాభితా తయారు చేస్తున్నందున గతంలో ఓటు హక్కు కలిగిన ఉన్న పట్ట భద్రులు సైతం తిరిగి నూతనంగా దరఖాస్తు చేయాలని చెప్పారు. పట్ట భద్రుల నియోజక వర్గం ఓటరు నమోదుకు వచ్చిన దరఖాస్తులు క్షేత్రస్థాయిలో పరిశీలించి ఓటరు నమోదు చేయాలన్నారు. దరఖాస్తులు పటిష్ట భద్రపరచాలని సూచించారు. పట్టభద్రులు ఓటుహక్కు నమోదుకు అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలల్లో అవగాహన కల్పించాలని, ఫ్లెక్సీ ఏర్పాటు చేయాలని చెప్పారు. పట్టభద్రుల నియోజక వర్గ ఉప ఎన్నిక ఓటరు జాబితా రూపకల్పన ఎన్నికల సంగం నిబంధనలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కలిగించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డాక్టర్ రాంబాబు, డిఆర్వో రవీంద్రనాథ్, అన్ని మండలాల తహసిల్దారులు, ఎంపిడిఓలు తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి




**– ఇంచార్జ్ చవ్వ మహేష్ కుమార్, యాదగిరి సత్తయ్య**

కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు చెల్లించాలి ఇంచార్జ్ చవ్వ మహేష్ కుమార్, యాదగిరి సత్తయ్య అధ్యక్షులు డిమాండ్ చేశారు. గురువారం సింగరేణి కొత్తగూడెం హెడ్ ఆఫీస్ ముందు సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్ట్ మజ్దూర్ సంఘ్ (బిఎంఎస్) ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న కాంటాక్ట్ కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు చెల్లించాలని, ఉద్యోగ సామాజిక భద్రత కల్పించాలని, కాంట్రాక్టు కార్మికులకు 20 శాతం బోనస్ చెల్లించాలని డిమాండ్ చేవారు. కాంట్రాక్టు కార్మిక కుటుంబ సభ్యులకు సింగరేణి హాస్పిటల్స్‌లలో మెడికల్ సౌకర్యం కల్పిస్తామని, ఇఎస్ఐ సౌకర్యం కల్పిస్తామని, యాజమాన్యం అంగీకరించిందని కానీ ఇప్పటివరకు అమలు చేయలేదని వెంటనే అమలు చేయుటకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి నెల 7వ తేది లోపు వేతనాలు చెల్లించేందుకు వేతనాల పట్టికలు పంపిణీ చేస్తామని అంగీకరించిన అమలు కాలేదని జాప్యం జరుగుతుందని వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసినారు, సెప్టెంబర్ 9 నుంచి 26 వరకు 18 రోజులు సుదీర్ఘమైన సమ్మె 2022 సంవత్సరంలో చేసినారని తేది 26.09. 2022 నాడు డిప్యూటీ సెంట్రల్ లేబర్ కమిషనర్ హైదరాబాద్ సమక్షంలో జరిగిన ఒప్పందాన్ని వెంటనే అమలు చేయుటకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసినారు. దేశవ్యాప్త బొగ్గు గని కార్మికుల కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ సీఎంపిఎఫ్ భవిష్య నిధి 2015 నుండి 2018 వరకు రూ.1390.25 కోట్లు దివాన్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పెట్టుబడులు, 2011–2014 ఆర్థిక సంవత్సరంలో ఇన్ఫ్రాస్ట్రక్చర్ లీజింగ్ అండ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ (ఐఎల్ అండ్ ఎఫ్ఎస్) రిలయన్స్ క్యాపిటల్ కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ భవిష్య నిధిలో జరిగిన కుంభకోణాలపై సిబిఐ ద్వారా విచారణ జరిపించి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో ఎబికెఎంఎస్ కార్యదర్శి పి.మాధవనాయక్, ఎస్‌సిఎంకెఎస్ ప్రధాన కార్యదర్శి టి.స్.పవన్‌కుమార్, సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్ట్ మజ్దూర్ సంఘ్ ప్రధాన కార్యదర్శి ఇనపనూరి నాగేశ్వరరావు, కేంద్ర ఉపాధ్యక్షులు దొడ్డి నిర్మల, మొగిలిపాక రవి, టి.వి.సూరి, సంఘం చందర్, మూర్తి, నర్మద అశ్విని, మాధురి, గాయత్రి రమణ, మానసజయ, నాగ స్వరూప, విజయలక్ష్మి, రమాదేవి అనూష, సంతోషి, వెంకటేష్ సత్యనారాయణ, సాయి రాము, రవీందర్, హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే జారేను సన్మానించిన విశ్రాంతి ఉద్యోగుల సంఘం..



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) – ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో అసరా పేట నియోజకవర్గం నుండి భారీ మెజారిటీతో గెలుపొందిన శాసనసభ్యులు జారే ఆదినారాయణ ను మండల విశ్రాంతి ఉద్యోగుల సంఘం నాయకులు గురువారం ఘనంగా సన్మానించారు. మండల పరిధిలోని గండుగుపల్లి గ్రామంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ నివాసం నందు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందించి శు భాకాంక్షలు తెలిపారు. ఈ క్రమంలోనే శాసనసభ్యులు జారే ఆదినారాయణ విశ్రాంతి ఉద్యోగుల సంఘం డైరీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రావెల్లి అజయ్ కుమార్, చక్రపు సూర్యనారాయణ, నంగిడ్ల రాములు, షేక్ హైదర్,వెలిచేటి లక్ష్మమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం ఎస్సై సంతోష్



లక్ష్మీదేవిపల్లి,సూర్య(మేజర్ న్యూస్) – మండలం లో పట్ట పగలు అక్రమ ఇసుక రవాణా అనే శీర్షికకు స్పందించిన లక్ష్మీదేవిపల్లి ఎమ్మార్వో ఎస్సై ఇసుక రవాణా చేసే ప్రాంతాలలో వాగులోకి ట్రాక్టర్లు వెళ్లకుండా జెసిబి తోటి గుంతలు తీయించారు. ఎవరైనా అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని లక్ష్మీదేవి పల్లి మండలంలో ఎక్కడైనా అక్రమ ఇసుక రవాణా జరిగితే తనకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

# ఫారెస్ట్ అధికారుల వాహనాన్ని డ్యామేజ్ చేసిన వ్యక్తి అరెస్ట్.

టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – మండలంలో ఈనెల 9వ తేదీన అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ లను అడ్డుకొనుటకు ప్రయత్నించిన ఫారెస్ట్ అధికారుల వాహనాన్ని డామేజ్ చేసిన వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు టేకులపల్లి ఎస్ ఐ. రమణారెడ్డి తెలిపారు. ఎస్ ఐ. రమణారెడ్డి కథనం ప్రకారం లాలు తండకు చెందిన నునావత్. హాతిరామ్ అనిశెట్టిపల్లి ఇల్లందు పట్టణానికి ఇసుక రవాణా చేస్తుండగా ఇల్లందు ఫారెస్ట్ అధికారులు అడ్డుకోవడానికి ప్రయత్నించగా అధికారుల ఇన్నోవా కార్ ను. ఢీ కొట్టి పారిపోయినట్లు తెలిపారు. అక్రమంగా రవాణా చేస్తూ ఫారెస్ట్ అధికారుల విధులకు ఆటంకం పరిచి కారును డామేజ్ చేసిన హతిరామును అరెస్ట్ చేసే ఇల్లందు సబ్ జైలుకు తరలించినట్లు తెలిపారు. చట్టానికి విరుద్ధంగా ప్రవర్తించిన వారిపై కేసు నమోదు చేసి కఠిన చర్య తీసుకుంటామని ఎస్. ఐ. ఇసుక ట్రాక్టర్ల యజమానులను హెచ్చరించారు.



# చైతన్య స్కూల్లో ఘనంగా సంక్రాంతి వేడుకలు




లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – మండలంలోని చైతన్య టెక్నో స్కూల్లో ముందస్తు సంక్రాంతి వేడుకలు కన్నుల పండుగగా, పల్లెటూరి వాతావరణం కళ్ళ ముందు ఆవిష్కారమైనట్లుగా, తెలుగుతనం ఉట్టిపడేలా జరిగాయి. ఈ సందర్భంగా తరగతిగది ఉపాధ్యాయులు సంక్రాంతి విశిష్టతను విద్యార్థులకు వివరిస్తూ సంవత్సరానికి పన్నెండు సంక్రాంతులు ఉంటాయని, సూర్యుడు మకర రాశిలో ప్రవేశించే మకర సంక్రాంతిని మనం సంక్రాంతి పర్వదినంగా జరుపుకుంటున్నామని తెలియజేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బొమ్మలకొలువు, చిన్నారులకు భోగిపళ్ళ ఆశీర్వాదం, గొబ్బెమ్మలు, గాలిపటాలు, కన్నులపండుగగా ఉన్నాయని తెలిపారు. తెలుగు పండుగల సాంప్రదాయాలు ఈ తరం పిల్లలకు కళ్ళకు కట్టినట్లు, హరిదాసు, బుడబుక్కల, పల్లె పడుచుల వేష ధారణలతో, రంగురంగుల రంగవల్లులతో, గొబ్బెమ్మలతో, బొమ్మల కొలువులతో, గాలిపటాలతో, ఆటపాటలతో ఆడి పూర్తి పండుగ వాతావరణం నెలకొల్పారని, ఇందుకు కృషి చేసిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేసారు. ప్రైవేట్ విద్యా సంస్థ అయినప్పటికీ కేవలం చదువులకే పరిమితం కాకుండా పిల్లలకు మత సామరస్యం తెలుపుతూ అన్నిమతాల పండుగల విశి ష్టతలను విద్యార్థులకు తలియజేప్పాలని ఉద్దేశంతో ఇలాంటి వేడుకలను జరుపుతున్నామని, తల్లిదండ్రులు కూడా ఎంతో ఉత్సాహంతో, ఎంతో ఖర్చుపెట్టి తమ పిల్లలను రకరకాల వేషధారణలు వేయించటం అభినందించదగ్గ విషయమన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు, తల్లి దండ్రులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసారు.

## కెటిపిఎస్-5, 6, 7 దశలను సందర్శించిన జెంకో డైరెక్టర్ లక్ష్మయ్య



పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) – మండల కేంద్రంలోని కెటిపిఎస్ -5, 6, 7 దశలలోని వివిద విభాగాలను (బాయిలర్, మిల్స్, కోల్‌ప్లాంట్ టిప్పర్ ఏరియా, యుసిమి) టిఎస్ జెంకో థర్మల్ డైరెక్టర్ బి.లక్ష్మయ్య గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు కర్మాగారం యొక్క ఆపరేషన్, మెయింటేన్స్‌కు సంభందించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం డైరెక్టర్‌ని కెటిపిఎస్–5, 6, 7 దశల చీఫ్ ఇంజనీర్లు ఎం.ప్రభాకర్‌రావు, పి.వెంకటేశ్వరరావు, ఎస్ఈలు వి.వెంకటేశ్వర్లు, టి.సత్యనారయణ, జివి.ధర్మారావు, పి.కృష్ణ, బి.మొక్షవీర్ , డిప్యూటి సిసిఎ పి.రామారావు, ఎస్‌పిఎఫ్ ఆర్ఐ రత్నారావు, వివిద విభాగాలకు సంభందించిన డిఈలు, ఎడిఈలు, ఏఈలు అనుసరించటం జరిగినది. ఈ సందర్బంగా ఐటి కాన్ఫరెన్స్‌హాల్‌లో క్రిటికల్ రివ్యూ మీటింగ్ ను ఏర్పాటు చేసి వివిద సాంకేతిక అంశాలను చర్చించారు. ఈ సమావేశంలో కెటిపిఎస్–5,6 దశల సీఈలు, ఎస్ఈలు, డిఈలు, ఎస్ఎఓలు, చీఫ్ కెమిస్ట్‌లు, డిజిఎంలు పాల్గొన్నారు.



## కెటిపిఎస్‌లో ఫుట్‌బాల్, బాల్‌బ్యాట్‌మెంటన్ టోర్నమెంట్



పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) – మండలకేంద్రంలోని కెటిపిఎఎస్–5, 6, 7 దశల చీఫ్ ఇంజనీర్ పి.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో టిఎస్ జెంకో ఇంటర్ ప్రాజెక్ట్స్ ఫుట్‌బాల్, బాల్ బాడ్‌మెంటన్ టోర్నమెంట్ గురువారం నిర్వహించారు. ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో విద్యుత్ సౌదాపై కెటిపిఎస్–5, 7 దశలు 5, 0 స్కోర్‌తో, బిటిపిఎస్‌పై కెటిపిఎస్–7 దశ 6,01 స్కోర్‌తో విజయం సాధించింది. అదేవిధంగా పులిచింతలపై కెటిపిపి 6, 0 స్కోర్‌తో, ఆర్‌టిఎస్‌పై బిజెపిఎస్ 2,0 స్కోర్‌తో విజయం సాధించిది. కెటిపిఎస్–7 దశపౖ కెటిపిఎస్–5,6 దశ 1,0 స్కోర్‌తో, నాగార్జునసాగర్‌పై విద్యుత్ సౌదా 2,0 స్కోర్‌తో, ఆర్‌టిఎస్‌పై కెటిపిపి 5,0 స్కోర్‌తో విజయం సాధించింది. అదేవిధంగా బాల్‌బ్యాట్‌మెంటన్‌లో జురాలపై కెటిపిఎస్–7 దశ 2, 0 స్కోర్‌తో, బిటిపిఎస్‌పై కెటిపిపి 2,0 స్కోర్‌తో విజయం సాదించాయి. శ్రీశైలముపై కెటిపిఎస్–5,6 2,0 స్కోర్‌తో పోచంపాడుపై కెటిపిపి 2,0 స్కోర్‌తో విజయం సాదించాయి. ఈ టోర్నమెంట్స్ రౌండ్ రాబిన్ పద్దతిలో నిర్వహించినట్లు టిఎస్ జెకో ఎస్‌పిఎం లోహిత్ ఆనంద్, జనరల్ సెక్రటరీ వై.వెంకటేశ్వరులు తెలిపారు.



## అభివృద్ధి కార్యక్రమాల నిధుల మంజూరుకు ప్రతిపాదన పంపాలి



**– నీతి అయోగ్ మిషన్ డైరెక్టర్ వి.రాధ**

కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్‌న్యూస్) – ఆకాంక్షిత (యాస్పిరేషనల్) జిల్లాలలో చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు కొరకు ప్రతిపాదన పంపాలని నీతి అయోగ్ మిషన్ డైరెక్టర్ వి.రాధ తెలిపారు. గురువారం ఢిల్లీ నుండి ఆకాంక్షిత జిల్లాల కలెక్టర్లతో ఆమె వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు ఐడిఓసి కార్యాలయం నుండి పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల మాట్లాడుతూ యాస్పిరేషన్ డిస్టిక్ బ్లాక్స్ ప్రోగ్రాం కింద జిల్లాకు రూ.4కోట్లు మంజూరు చేశారని, అట్టి నిధుల వినియోగంపై రూ.4కోట్లకు ద్రవ్య వినిమయ ధ్రువీకరణ పత్రాలు కూడా పంపడం జరిగిందని చెప్పారు. మిగిలిన రూ.3 కోట్ల నిధుల మంజూరుకు ప్రతిపాదనట్లు చెప్పారు. ఈ సమావేశంలో సిపిఓ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## "టీఎస్పీటీఏ" క్యాలెండర్ ఆవిష్కరించి డిఈఓ వెంకటేశ్వరచారి




కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) – తెలంగాణ స్టేట్ ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ (టీఎస్పీటీఏ) వార్షిక క్యాలెండర్ 2024 ను జిల్లా విద్యాధికారి వెంకటేశ్వరచారి గురువారం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక ఉపాధ్యాయులు విద్యకు వెన్నుముక లాంటివారని, సమాజంలో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే శక్తి ఉపాధ్యాయులకే ఉందన్నారు. జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీ పరిధిలో పాఠశాలలు లేని ప్రాంతాలను గుర్తించి పాఠశాలలను తెచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎండి.లాల్‌మహమ్మద్, జిల్లా ప్రధాన కార్యదర్శి కె.హెచ్.జవహర్ బాబు, జిల్లా మహిళా అధ్యక్షురాలు కె.మంగా, తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీకి మారుపేరు ఇల్లందు బస్సు కండక్టర్ శైలజ



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) – ఖమ్మం నుండి సాయంత్రం ఐదున్నరకు ఇల్లందుకు వచ్చిన బస్సు నుండి ప్రయాణికులందరు దిగి వెళ్లిపోయారు. చివరలో బస్సు నుండి దిగుతున్న కండక్టర్ శైలజకు బస్సు వెనక సీట్లో మనీ పర్స్ కనబడింది. అప్పటికే ప్రయాణికులు అందరూ దిగి పోతున్నారు. మనీపర్సు తెరిచి చూడగానే అందులో రూ.5000/–లు, ఫోటో తదితర కాగితాలు ఉన్నాయి. వెంటనే పర్స్ పట్టుకొని బస్సు దిగి వెళ్ళిపోతున్న ప్రయాణికులను మనీ పర్సు దొరికిందంటూ కేక వేయడంతో వెనుదిరిగిన ప్రయాణికులలో సింగరేణిలో పనిచేస్తూ రిటైర్డ్ అయిన కార్మికుడు పర్సు నాదేనంటూ తెలపడంతో ఇల్లందు బస్సు డిపో సంబంధిత ఇన్చార్జి అధికారి బిఎస్.రాణి సమక్షంలో రూ.5000/– ల పర్సును రిటైర్డ్ అయిన కార్మికుడికి అందించడంతో దీంతో పర్సన్ అందుకున్న సింగరేణి రిటైర్డ్ అయిన కార్మికుడు సంతోషించి కండక్టర్ శైలజ కొనియాడారు. కండక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు. దేవుడు మిమ్మల్ని చల్లగా చూస్తాడని పేర్కొన్నాడు. నేటి రోజుల్లో ఇలాంటి నిజాయితీపరులు ఉండడం మూలంగానే ధర్మం ఇంకా నిలబడి ఉందని పర్సు అందుకున్న కార్మికుడు అన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు బస్సు డిపో మేనేజర్ బిఎస్ రాణి, డిపో ఉద్యోగులు నాగరాజు, నాగేశ్వరరావు, దేవయ్య, తదితరులున్నారు.